بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR
Qadian

www.akhbarbadr.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి: **9**
సంచిక : **48**
వార్షిక చందా 600/-రూ॥

**28 నవంబర్ 2024 క్రీ, శ. 28 నభువ్వత్ 1403 హి, శ.**
**25 జమాదిఉల్ అవ్వల్ 1446 హి,ఖ.**


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَاِنۡ تَعُدُّوۡا نِعۡمَۃَ اللّٰہِ لَا تُحۡصُوۡہَا ؕ اِنَّ اللّٰہَ لَغَفُوۡرٌ رَّحِیۡمٌ ○

﴿سورۃ النحل: آیت ۱۹﴾

**అనువాదం:**

మీరు అల్లాహ్ వరములను లెక్కించుటకు ప్రయత్నించినచో లెక్కించ లేరు. నిశ్చయముగా అల్లాహ్ సర్వవర ప్రదాత, పరమ కారుణ్యమూర్తి.

**(నహల్: 19)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అల్లాహ్ దయతో క్షేమంగా ఉన్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి కొరకు ప్రత్యేముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ గారికి ఆరోగ్యవంతమైన, చురుకైన సుదీర్ఘ జీవితంను ప్రసాదించుగాకా!. ఉన్నత ఆశయ సాధనాలను సమకూర్చుగాకా!,అనుక్షణం హుజూర్‌ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

اَللّٰھُمَّ اَیِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ وَبَارِکْ لَنَا فِیْ عُمُرِہٖ وَاَمْرِہٖ

---

**అమితమైన ఆనంధం కేవలం అల్లాహ్ ద్వారనే లభిస్తుంది. అల్లాహ్‌ను కాదని ఏ సంతోషం లభించదు. అందుకే స్వర్గపు అత్యున్నతమైన అనుగ్రహంగా రిజ్వానున్ మ్మినల్లాహి అక్‌బర్ నే పేర్కొనడం జరిగింది.**

**హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:**

అమితమైన ఆనంధం కేవలం అల్లాహ్ ద్వారనే లభిస్తుంది. అల్లాహ్‌ను కాదని ఏ సంతోషం లభించదు. (బహుకరించుటకు) దాచబడి యున్న ప్రదేశాన్ని స్వర్గం అంటారు. స్వర్గాన్ని స్వర్గమని ఎందుకు పిలుస్తారు అనగా, అది అనుగ్రహాలతో కప్పబడి ఉంటుంది. అసలైన స్వర్గం మన అల్లాహ్‌యే. అతని వైపు బాధయే ఆపాదించబడదు. అందుకే స్వర్గపు అత్యున్నతమైన అనుగ్రహంగా **రిజ్వానున్ మ్మినల్లాహి అక్‌బర్** (తౌబహ్:72) నే పేర్కొనడం జరిగింది. మానవుడు మానవ స్థాయిలో ఏదో ఒక దు:ఖంలో మరియు బాధలో మునిగిపోతుంటాడు. కాని దైవసామిప్యతను పొందడం ప్రారంభించిన తరువాత నుండి, **తఖ్‌ల్లఖూ బి అఖ్‌లాఖిల్లాహి** లో ప్రతిబింభించిన తరువాత నుండి అదే స్థాయిలో సుఖమును మరియు సౌఖ్యమును ఆస్వాదిస్తుంటాడు. ఏ స్థాయి మేరకు దైవ సామిప్యతను పొందుతాడో అదే స్థాయిలో తప్పకుండా దేవుని అనుగ్రహాలను పొందుతుంటాడు. రఫఅ అనే పదం కూడ ఈ అర్ధవంతమైన స్థాయినే సూచిస్తుంది.

దేవునిలో లీనమై దైవం వైపు ఎదిగినప్పుడే సంపూర్ణ మోక్షం లభిస్తుంది. ఎవరైతే ఆధ్యాత్మిక ఎదుగుదలను పొందలేరో వారు **అఖ్‌లద ఇలల్ అర్జి** (ఆరాఫ్:177) గానే పరిగణించబడుతాడు. కావున మసీహ్ (అ) రఫఅ యొక్క భావం కూడ సంపూర్ణ మోక్షంను పొందడం కోసం ఎదగడమే అని అర్ధం. ఇది ఆధ్యాత్మిక ఎదుగుదల. ఒక మానవుడు ఎందుకు ఆకాశం వైపు ఎత్తుకోబడ్డాడు అనే అంశాన్ని ప్రతి కన్ను చూడలేదు.

● అవతరణ అనగా గౌరవం మరియు వైభవం. కావున నా అవతరణ కూడ ఈ స్థాయి వైభవాన్నే కల్గియున్నది. అప్పుడే అవతరణ కంటే ముందు మినార అనే ఉనికికి స్వయముగా వారే ప్రతికగా నిలుస్తారు. అవతరణ అనగా కేవలం పై నుండి క్రిందికి దిగిరావడం కాదు.

● అల్ హందులిల్లాహి తో ఖుర్ఆన్ షరీఫ్‌ను ప్రారంభించడానికి గల కారణం కూడ ఇదే. అనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విశ్వాసం పెరుగవలెను. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ ద్వారా కూడ ఈ విషయమే తెలుస్తుంది. అనగా మానవుడు ప్రయత్నించి అలసిపోయినప్పుడు చివరికి అల్లాహ్ తాలా వైపే దృష్టిని మరల్చుతాడు.

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 21 ఎడిషన్ 2018 ఖాదియాన్).**

---

**దైవ ఏకత్వంను స్వీకరించనంత వరకు మానవుని మేథస్సు ఎప్పుడు కూడ అలజడులు మరియు సమస్యల నుండి మోక్షం పొందలేదు. పరిస్థితులను చూసినచో తెలియునదేమనగా, దైవ ఉనికిని స్వీకరించకుండా తిరస్కరించిన వారు ఎల్లప్పుడు ఏదో ఒక సమస్యలో గాని, ఆందోళనకు గాని గురి అవుతూనే ఉన్నట్లు తెలుస్తుంది**

**ఫజ్‌తనిబూ ర్రిజ్‌సాఆ మినల్ అవ్‌సాని వజ్‌తనిబూ ఖౌల జ్జూర్** (హజ్:32) ను విశ్లేషిస్తూ హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహు తాలా అన్‌హు ఇలా పేర్కొన్నారు. "వాస్తవమేమనగా, దైవ ఏకత్వంను స్వీకరించనంత వరకు మానవుని మేథస్సు ఎప్పుడు కూడ అలజడులు మరియు సమస్యల నుండి మోక్షం పొందలేదు. పరిస్థితులను చూసినచో తెలియునదేమనగా, దైవ ఉనికిని స్వీకరించకుండా తిరస్కరించిన వారు ఎల్లప్పుడు ఏదో ఒక సమస్యలో గాని, ఆందోళనకు గాని గురి అవుతూనే ఉన్నట్లు తెలుస్తుంది.వారికి ఎన్నడు కూడ నిజమైన ప్రశాంతత, మనశ్శాంతి వంటివి లభించవు. మానవుడు ఈ ప్రపంచంలోకి మొదటిసారిగా వచ్చినప్పుడు, అతనికి సూర్యుడు ఒక బంగారపు పళ్ళెము వలే కనిపించేవాడు. చంద్రుడు అతనికి మెరుస్తున్న బింధువుగా కనిపించేవాడు. అదే విధముగా నక్షత్రాలలో కొన్ని విత్తనాల వలే, కొన్ని రేగుపండ్ల వలే, కొన్ని అక్రోట్ మరికొన్ని సేపుల వలే కనిపిస్తుండేవి. భూమి మీద ఉన్నటు వంటి చెట్టు, మొక్కలు అతనికి సూర్య, చంద్రులు, నక్షత్రాల కంటే పెద్దవిగా కనిపించేవి. అందుకే అతనికి ఆశ్చర్యమును కల్గించే విషయమేమనగా, కొన్ని వందల మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి అవి, వాటి వరకు మానవుని చేయి చేరుకోక పోయినను, అతడు పర్వతాలపై నిలబడిన అందుకోలేనంత ఎత్తులో ఒక చిన్నపాటి బింధువు కనువిందు చేస్తూ ప్రపంచం మొత్తానికి వెలుగును నింపుతుంది. రాత్రివేళలో ఒక చిన్నపాటి తెల్లటి పాత్ర బహిర్గతమై ప్రపంచం మొత్తం చల్లని కాంతిని వెదజల్లుతుంది. మిలమిల మెరిసే వేలాది నక్షత్రాలు ఆకాశంలో విస్తరించి ప్రకాశిస్తూ అతని చూపులకు ఆనందాన్ని కల్గిస్తున్నాయి. అతని కన్నుల కోసం మనోరంజకమైన ఒక దృశ్యాన్ని సృష్టిస్తున్నాయి. ఉదయం కాగానే ఇవన్ని మాయమైపోతున్నాయి. ఇవన్ని అతనిని ఖచ్చితముగా ఆశ్చర్యమునకు గురి చేస్తున్నాయి. ఒకవేళ అల్లాహ్ తాలా ఆరంభములోనే అతని చేతిని పట్టుకోని అతనికి సన్మార్గంను చూపనిచో అతడు నిజంగా ఆశ్చర్యంలోనే మునిగిపోయేవాడు.

---

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

■ హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజియల్లాహు అన్‌హు గారు ఈ విధముగా ఉల్లేఖించారు. నేను దైవమార్గంలో ఒక బాటసారికి ఒక గుర్రాన్ని ఇచ్చాను. ఆ గుర్రమును తీసుకున్న వ్యక్తి దానిని సరిగ్గా చూసుకోలేకపోయాడు. కావున నేను అతని నుండి ఆ గుర్రాన్ని కొనుగోలు చేయాలనుకున్నాను. పైగా అతడు దానిని తక్కువ ధరకు విక్రయిస్తాడు అని భావించాను. కావున ఈ విషయంను గూర్చి నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాను. అందుకు హుజూర్ (స) ఇలా అన్నారు. " అతడు నీకు ఒక దిర్హమునకు విక్రయించినా కూడ నీవు దానిని కొనుగోలు చేయకుము. ఎందుకనగా తానుగా దానం చేసి, తిరిగి తీసుకున్న వ్యక్తి తను కక్కిన పదార్థాలను మరల తిన్నటువంటి కుక్కను పోలినవాడవుతాడు."

■ హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉబైదుల్లాహ్ బిన్ ఉబై మలైకా ఇలా ఉల్లేఖించారు. ఇబ్నే జదాన్ యొక్క స్వతంత్ర్యము పొందిన బానిస సుహైబ్ కుమారులు రెండు పడక గదులు మరియు ఒక భవనం తమదని ప్రకటించారు. అందుకు కారణం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వాటిని సుహైబ్‌కు ఇచ్చారు. అందుకు మర్వాన్ " ఇట్టి విషయమై మీ వద్ద ఏదైనా సాక్ష్యం ఉన్నదా?" అని అడిగారు. అందుకు సుహైబ్ కుమారులు "(హజ్రత్ అబ్దుల్లాహ్) ఇబ్నే ఉమర్ రజి సాక్ష్యం " అని సమాధానం ఇచ్చారు. మర్వాన్ హజ్రత్ అబ్దుల్లాహ్‌ను పిలిపించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ రజి "నిశ్చయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుహైబ్‌కు రెండు పడక గదులు మరియు ఒక భవనాన్ని ఇచ్చారు " అని సాక్ష్యం చెప్పారు. కావున మర్వాన్ గారు హజ్రత్ అబ్దుల్లాహ్ రజి గారి సాక్ష్యం కారణముగా సుహైబ్ కుమారుల పక్షంలో తీర్పునిచ్చారు.

ఈ సంచికలో...


**(1) 28 జూన్ 2024 నాటి జుమా ప్రసంగం ........ పేజి 2లో.**

**(2) 05 జులై 2024 నాటి జుమా ప్రసంగం ...... పేజి 7లో.**



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ కోటలవైపు బయలు దేరినప్పుడు " హుజూర్ (స) తమ ప్రతినిధిగా మదీనా ప్రజలకు ఇబ్నే మక్తూమ్ రజిను ఇమాంగా నియమించారు. ఆపై స్వయముగా అనుచరుల ఒక బృందంతో పాటు మదీనా నుండి బయలుదేరి బనూ నజీర్ తెగవారి ప్రాంతానికి చేరుకోని వారిని ముట్టడించారు. బనూ నజీర్ తెగవారు ఆ కాలపు యుద్ధ విధానం మేరకు వారు కోటలోకి వెళ్ళి ద్వారములు మూసివేశారు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముట్టడి చేసిన సమయంలో యూదులను మరొక్కసారి క్షమించివేసినట్లు, వారితో మరల నూతనముగా ఒప్పందం చేసుకోవడానికి ముందుకు వచ్చినట్లు గలదు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో ఇలా అన్నారు. ఇన్నకుమ్ వల్లాహి లా తఅమనూన ఇన్దీ ఇల్లా బిఅహ్దిన్ తుఆహిదూని అలైహి అనగా మీపై నాకు ఎలాంటి నమ్మకం లేదు. కాని మీరు నాతో నూతనముగా ఒప్పందం చేసుకున్నచో (నమ్మకం కలుగవచ్చును). కాని యూదులు మరల ఒప్పందం చేసుకోవడానికి తిరస్కరించారు.

ముసల్మానులు యూదుల ఖర్జూర చెట్లను కాల్చి వారిలో ఉన్నటు వంటి ఆందోళనలను ఇంకా పెంచారు. అల్లాహ్ తాలా వారి హృదయాలలో భయాన్ని సృష్టించాడు. వారి ధైర్యం సన్నగిల్లసాగింది. ఆయుధాలను పడవేయుటకు సిద్ధమైనారు. కావున తాము మదీనా నుండి వెళ్ళిపోవుటకు సిద్ధముగా ఉన్నామని , సురక్షితముగా వెళ్ళుటకు తమకు ఒక అవకాశంను ఇవ్వాలని వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అభ్యర్థనను పంపించారు.

యూదులు ఈ అవకాశాన్ని ఎంతగా ఉపయోగించుకున్నారనగా, వారు తమ ఇంటి గుమ్మాలను , కిటికీలను వేరుచేసుకొని సుమారు 600ల ఒంటెలపై సామాగ్రిని తీసుకవెళ్ళారు. అలా వారు వారి దుర్బిద్ధిని ప్రదర్శించారు. అంతేగాకా వారు తీసుకపోవడానికి వీలు లేని సామాగ్రిని సాధ్యమైనంత వరకు పూర్తిగా నాశనం చేయుటకు ప్రయత్నించారు. అంతేగాకా ముసల్మానులకు ఉపయోగ పడకూడదని వారు తమ ఇంటి కప్పులను మరియు గోడలను కూడ కూల్చివేశారు. ఇండ్లను కూడ కూల్చివేసి వెళ్ళారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగవారిని సిరియా వైపు వెళ్ళమని సూచించారు. అనగా అరబ్‌లో ఉండకండి అని చెప్పారు. అయినా కూడ వారి కొంత మంది నాయకులు ఉదా॥ సల్లామ్ బిన్ అబుల్ హుఖైఖ్ మరియు కినాన బిన్ రబీఉ మరియు హుయ్యా బిన్ అఖ్తబ్ వంటి వారు తమ ప్రజలను తీసుకోని హిజ్జాజ్‌కు ఉత్తర దిశలో ఉన్నటు వంటి యూదుల ప్రముఖ నగరం ఖైబర్‌లో నివాసంను ఏర్పర్చు కున్నారు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ సంపదను ముహాజిర్లలోనే పంచిపెట్టారు. అన్సార్‌లలో కేవలం ఇద్దరు నిస్సహాయ అనుచరులకు మాత్రమే ఆ సంపదను పంచిపెట్టారు. ఆ ఇద్దరు అనుచరుల పేర్లు హజ్రత్ సహ్‌లి బిన్ హునైఫ్ మరియు హజ్రత్ అబూ దుజాన రజిలు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్‌కు చెందిన తోటలలో నుండి వచ్చే ఆధాయంలో నుండే తమ పవిత్ర సతీమణులకు సంవత్సరం పాటు సరిపడ ఖర్చులను చెల్లించేవారు. హుజూర్ (స) పవిత్ర సతీమణుల సంవత్సరం పాటు ఖర్చులను చెల్లించేవారు. మిగిలిన ధనమును జిహాద్ కోసం, పేదల కోసం, అనాథల కోసం ఖర్చుచేసేవారు.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం ప్రత్యేకముగా దుఆలు చేస్తూ ఉండండి. అక్కడి పరిస్థితులు మెరుగుపడడం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా పాకిస్తాన్‌లో సాధారణ పరిస్థితులను నెలకొల్పి, శాంతి భద్రతలను నెలకొల్పు గాకా!. అహ్మదీయులను రక్షించుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 జూన్ 2024, (28 ఎహ్‌సాన్ 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

బనూ నజీర్ తెగకు చెందిన యుద్ధంను గూర్చిన ప్రస్తావన కొనసాగుతున్నది. ఈ యుద్ధ మిగిలిన వివరాలు ఈ విధముగా ఉన్నాయి. వీటిని గూర్చి హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స)లో ఈ విధముగా లిఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ కోటలవైపు బయలు దేరినప్పుడు " హుజూర్ (స) తమ ప్రతినిధిగా మదీనా ప్రజలకు ఇబ్నే మక్తూమ్ రజిను ఇమాంగా నియమించారు. ఆపై స్వయముగా అనుచరుల ఒక బృందంతో పాటు మదీనా నుండి బయలుదేరి బనూ నజీర్ తెగవారి ప్రాంతానికి చేరుకోని వారిని ముట్టడించారు. బనూ నజీర్ తెగవారు ఆ కాలపు యుద్ధ విధానం మేరకు వారు కోటలోకి వెళ్ళి ద్వారములు మూసివేశారు. బహుశా ఈ సందర్భములోనే అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్ మరియు మదీనాకు చెందిన ఇతర కపటవిశ్వాసులు బనూ నజీర్ తెగకు చెందిన నాయకులకు " మీరు ముసల్మానులకు భయపడకండి, మేము మీకు సహాయంను అందిస్తాము, మీ వైపు నుండి మేము కూడ పోరాడుతాము" అనే సందేశాన్ని పంపించారు. కాని నిజానికి యుద్ధం ప్రారంభమైనప్పుడు బనూ నజీర్ తెగవారు ఆశించిన మేరకు ఈ కపట విశ్వాసులు బహిరంగముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు సహసించలేదు. అదే విధముగా బనూ ఖురైజా తెగవారికి కూడ ముసల్మానులకు వ్యతిరేకముగా బహిరంగముగా మైదానంలోకి వచ్చి యుద్ధం ధైర్యం సరిపోలేదు. కాని వారి మనస్సు మాత్రం బనూ నజీర్ తెగవారికి సహకరించాలనే తపనతో నిండి ఉన్నది. అందువలన వారు గోప్యముగా బనూ నజీర్ తెగవారికి సహాయంను అందించ సాగారు. ఈ విషయం కూడ ముసల్మానులకు తెలిసిపోయింది. మొత్తానికి బనూ నజీర్ తెగవారు బహిరంగముగా మైదానంలోకి వచ్చి యుద్ధం చేయలేదు, కాని కోటలో సురక్షితముగా తల దాచుకున్నారు. కాని వారి కోటలు ఆ కాలం దృష్ట్యా చాలా పటిష్టముగా ఉన్నాయి గనుక ముసల్మానులు వారిని ఏమి చేయలేరు, చివరికి అలసిపోయి వారే ముట్టడిని వీడి వెళ్ళిపోతారు అనే ధైర్యంతో ప్రశాంతముగా కూర్చున్నారు. ఆ కాలం దృష్ట్యా అలాంటి పటిష్టమైన కోటలను జయించడం నిజానికి అంత సులభమైన విషయం కాదు. చాలా కష్టతరం, ఇబ్బందితో కూడిన వ్యవహారం. పైగా చాలా సుదీర్ఘమైన ముట్టడి చేయవలసి ఉంటుంది. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 526)**

మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ ప్రాంతానికి చేరుకున్నారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగ వారిని

ముట్టడి చేశారు. ఈ ముట్టడి 6 రోజుల వరకు కొనసాగింది. మరొక కథనము మేరకు 15 రోజులు, 20 రోజుల వరకు కొనసాగినట్లు గలదు. ముట్టడి మధ్య కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని చెట్లను నరికివేసి, వాటిని కాల్చివేయండి అని ఆదేశించారు. ఎందుకనగా యూదులు కోట బురుజల పై నుండి బాణాలను మరియు రాళ్ళను విసురుతున్నారు. ఈ చెట్లు వారికి రక్షణగా నిలుస్తున్నాయి. వారికి కవచముగా ఉన్నాయి. అనగా దాడి చేసిన తరువాత వారు ఈ చెట్ల చాటున దాక్కోసాగారు. అందుకే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అబూ లైలా మాజినీ మరియు అబ్దుల్లాహ్ బిన్ సలామ్‌లకు ఆయా చెట్లను నరికి వేసి, కాల్చివేసే బాధ్యతను అప్పగించారు. ఈ చర్య కేవలం శత్రువుల దొంగ దాడి నుండి తమను కాపాడుకోవడం కోసం మాత్రమే చేసిన చర్య. అంతేగాని తోటలను నాశనం చేయడం కోసం చేసినది ఏ మాత్రం కాదు. ఎందుకనగా ఇస్లాం చెట్లను నరికివేయకూడదని ఆదేశిస్తుంది. మరల ఇలా వ్రాసారు. అబూ లైలా మాజినీ యూదుల అజ్వా ఖర్జూర ఫలముల చెట్లను కాల్చివేస్తున్నారు. అబ్దుల్లాహ్ బిన్ సలాం అజ్వా చెట్లను కాకుండా ఇతర ఖర్జూర చెట్లను కాల్చివేస్తున్నారు. కథనములో పనికి రాని చెట్లను అడ్డులేకుండా ఉండడం కోసం కాల్చివేస్తున్నారని కూడ గలదు. దీని వివరణను నేను తరువాత తెలియజేస్తాను. మొత్తానికి ఈ కథనములో వ్రాసి ఉన్న దాని ప్రకారంగా చూసినచో హ్రజత్ అబూ లైలా ఇలా పేర్కొన్నాడు. ఈ చెట్లు వారికి చాలా విలువైనవి. వీటిని కాల్చివేసినచో వారికి చాలా బాధ కల్గుతుంది. యూదులకు చాలా బాధ కల్గుతుంది. ఎందుకనగా వీటి నుండి వచ్చే ఆధాయం ద్వారనే వారి జీవనోపాధి కొనసాగుచున్నది. హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలామ్ ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా వారి సంపదను దైవ ప్రవక్త కొరకు యుద్ధ సంపదగా చేయును. అబ్దుల్లాహ్ బిన్ సలామ్ గారి ఈ వాక్యమును చూసినచో యూదులకు లాభదాయకమైన అజ్వా ఖర్జూర చెట్లను కాల్చివేయలేదని, ఇతర చెట్లనే కాల్చివేశారని తెలుస్తుంది. వారి ఇలా తెలిపారు. అజ్వా చాలా అద్భుతమైన ఆధాయమును సమకూర్చుతుంది. కావున వారు ఇలా అన్నారు. ఈ సంపద ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొరకు ఉపయోగపడుతుంది. వారి చెట్లు మంటలో కాలిపోవడాన్ని చూసినప్పుడు యూదుల మహిళలు గగ్గోలు పెట్టి ఏడవడం ప్రారంభించారు. వారి ముఖాలపై వారే కొట్టుకోసాగారు. సర్వ కోల్పోయిన వారిలా విలపించసాగారు. ఆ దృశ్యాలను చూసిన యూదులు వెంటనే సందేశాన్ని పంపించారు. ఓ ముహమ్మద్! మీరు చాలా గౌరవనీయులు, ఉన్నతులు. మీరు అల్లరులు, అలజడులను నిలవరించేవారు. అన్ని రకాల తగాదలను అయిష్ట పడేవారు. అలాంటి మీరే ఈ పని చేస్తున్నారా?. కాని ముందుగా ప్రస్తావించినట్లుగా ఈ చెట్లు వారికి దాక్కొవడానికి, రక్షణకు అనుకూలంగా ఉన్నాయి. అందుకే వారి ఈ రక్షణ గోడలను కూల్చడం తప్పనిసరి. ఇందులోని వివేకమేమనగా, ఎంత త్వరగా వీలు ఉన్నచో అంత త్వరగా వారి బలంను తగ్గించాలి. అప్పుడే ఇక ముందు ఎలాంటి హత్యలు, రక్తపాతాలు జరుగకుండా నివారించవచ్చును. పైగా అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేకమైన దైవవాణి తరువాతనే ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆయా చెట్లను కల్చివేయమని ఆదేశించారు. ఈ క్రమంలో యూదులు చేసిన ఆరోపణలను అల్లాహ్ తాలాయే స్వయముగా ఈ విధముగా ఖండించాడు. **మా ఖతఅతుమ్ మ్మిన్ ల్లీనతిన్ అవ్ తరక్‌తుమూహా ఖాఇమతన్ అలా ఉసూలిహా ఫబిఇజ్‌నిల్లాహి వలియుఖ్‌జియల్ ఫాసిఖీన్.** (హషర్:6) అనగా మీరు ఏ ఖర్జూర చెట్టును నరికివేసినను, ఏ ఖర్జూర చెట్టును నరకకుండా వదిలివేసినను అల్లాహ్ ఆదేశముతోనే అలా చేసినారు. అతడు దురాచారులను అవమాన పర్చుటకు ఇలా ఆదేశించెను.

కొన్ని కథనాలలో ఈ విధముగా గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముట్టడి చేసిన సమయంలో యూదులను మరొక్కసారి క్షమించివేసినట్లు, వారితో మరల నూతనముగా ఒప్పందం చేసుకోవడానికి ముందుకు వచ్చినట్లు గలదు. ఈ క్రమంలోనే హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులతో ఇలా అన్నారు. **ఇన్నకుమ్ వల్లాహి లా తఅమనూన ఇన్‌దీ ఇల్లా బిఅహ్‌దిన్ తుఆహిదూని అలైహి** అనగా మీపై నాకు ఎలాంటి నమ్మకం లేదు. కాని మీరు నాతో నూతనముగా ఒప్పందం చేసుకున్నచో (నమ్మకం కలుగవచ్చును). కాని యూదులు మరల ఒప్పందం చేసుకోవడానికి తిరస్కరించారు. యూదులు సంపదకై అత్యాశను కల్గియుంటారు. అందుకే వారి విలువైన చెట్లను కాల్చివేస్తుండగా వెంటనే వారు లొంగిపోయారు. ఆపై వారు ఆ ప్రాంతాన్ని వీడిపోవడానికి అంగీకరించారు.

**(దాయిరే మాఆరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, సంపుటి 7, పేజి 183-185, బజమే ఇక్బాల్ లాహోర్ 2022)**

ఇది జీవన రచయితలకు చెందిన ఒక ఆధారము. ఇప్పుడు మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్(స)లో ప్రస్తావించిన అంశాన్ని తెలియ పరుస్తాను. వారు ఇలా వ్రాసారు. “ చాలా రోజుల వరకు ముసల్మానులు ముట్టడిని కొనసాగించారు. కాని ఎలాంటి ఫలితము వెలువడడం లేదు. ముట్టడి చేసి కొన్ని రోజులు అవుతుంది. కాని ఫలితము వెలువడడం లేదు. పైగా బనూ నజీర్ తెగవారు పోరాటం చేస్తూనే ఉన్నారు. అందువలన ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగకు చెందిన ఖర్జూర చెట్లలో కోట బయట ఉన్న కొన్ని చెట్లను నరికి వేయండి అని ఆదేశించారు. అక్కడ నరికివేయబడినవి లీన వర్గానికి చెందిన ఖర్జూరపు చెట్లు. వీటిని తక్కువ స్థాయి గల ఖర్జూర చెట్లుగా భావిస్తుంటారు. వీటి ఫలములు సాధారణముగా మానవులు తినలేరు. ఈ ఆదేశంలోని విజ్ఞత ఏమిటనగా ఇలా చెట్లు నరికివేయబడాన్ని చూసి బనూ నజీర్ తెగవారు భావోద్వేగానికి లోనవుతారు, ఫలితముగా కోట ద్వారములు తెరుస్తారు. ఇలా కొన్ని చెట్లను నరికివేయడం వలన చాలా మంది ప్రజల ప్రాణాలు సురక్షితముగా ఉంటాయి. పైగా రాజ్యంలో అల్లరులు, అలజడుల సమస్య కూడ దూరమైపోతుంది. కావున ఈ వ్యూహం పనిచేసింది. కేవలం 6 చెట్లనే నరికివేసి, వాటిని కాల్చివేయడం వలన బనూ నజీర్ తెగవారు బహుశా ముసల్మానులు ఖర్జూర ఫలములు ఉన్న చెట్లన్నింటిని నరికివేస్తారు, కాల్చివేస్తారు అని భయభ్రాంతులకు గురై గగ్గోలు పెట్టుతూ ఏడ్వసాగారు. నిజానికి ఖుర్ఆన్ కరీం వివరణ ఇచ్చినట్లుగా కేవలం లీన అనే పేరుగల తినడానికి ఉపయోగపడని ఖర్జూర చెట్లను మాత్రమే నరికివేయుటకు అనుమతినివ్వడం జరిగింది. మిగిలిన చెట్లను నరికివేయకూడదని ఆదేశించడం జరిగింది. పైగా సాధారణ రోజులలో శత్రువుల చెట్లను నరికివేయకూడదని ముసల్మానులను ఆదేశించడమైనది. మొత్తానికి ఈ వ్యూహం పని చేసింది. బనూ నజీర్ తెగవారు భావోద్వేగానికి గురైనారు. 15 రోజుల ముట్టడి తరువాత తమ సామాగ్రిని, చరాస్తులను తీసుకొని సురక్షితముగా వెళ్ళుటకు అనుమతించాలనే షరతుతో యూదులు కోట ద్వారాలు తెరిచారు. నిజానికి ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం గతంలో కూడ ఇదే షరతును విధించారు. వాస్తవానికి హుజూర్ (స) సంకల్పం రాజ్యంలో శాంతిని నెలకొల్పడమే అయినందున, పైగా ఈ యుద్ధం కోసం అయ్యే ఖర్చును భరించే స్థోమత లేనందున, ముసల్మానుల బాధను చూడలేక పోతున్నందున హుజూర్ (స) బనూ నజీర్ తెగవారి షరతును అంగీకరించారు. మరియు ఈ షరతును అమలు పర్చుటకు ముహమ్మద్ బిన్ ముసల్మా రజికు తమ పర్యవేక్షణలో బనూ నజీర్ తెగవారిని పూర్తి శాంతిభద్రతలతో మదీనా నుండి వెళ్ళగొట్టు బాధ్యతలను అప్పగించారు. ”

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ రజి పేజి 526-527)**

అవి మంచి ఖర్జూరములు కావని హ్రజత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు లిఖించినట్లుగానే బుఖారికి చెందిన ఒక విశ్లేషకుడు కూడ లిఖించాడు. బుఖారికి చెందిన కథనమును గూర్చి వివరిస్తూ ఇలా వ్రాసాడు. ఈ కథనమును గూర్చి వివరించదలచినచో ముందుగా అక్కడ కాల్చివేసిన ఖర్జూర ఫండ్లు తినేంత మంచివి కావు. ఒక విధముగా చెప్పదలచినచో సాధారణమైన మరియు ఎండిపోయినట్లుగా ఉండే ఖర్జూరపు చెట్లు. సాధారణముగా ప్రజలు వాటిని తినడానికి ఇష్టపడరు. ” **(నేమతుల్ బారి ఫీ షరహ్ సహీ బుఖారి, సంపుటి 7, పేజి 343 హదీస్ 4031 ప్రచురణ రోమీ పబ్లికేషన్స్ లాహోర్)** కేవలం 6 చెట్లను మాత్రమే కాల్చడం జరిగింది. సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో కూడ ఇలాగే ప్రస్తావించడం జరిగింది.

యూదుల నిస్సహాయత మరియు స్వయముగా వారే తమను తాముగా బహిష్కరించుకునెందుకు చేసిన అభ్యర్థనను గూర్చిన మిక్కిలి వివరాలు ఈ విధముగా ఉన్నాయి. “ ముసల్మానులు యూదుల ఖర్జూర చెట్లను కాల్చి వారిలో ఉన్నటు వంటి ఆందోళనలను ఇంకా పెంచారు. అల్లాహ్ తాలా వారి హృదయాలలో భయాన్ని సృష్టించాడు. వారి ధైర్యం సన్నగిల్లసాగింది. ఆయుధాలను పడవేయుటకు సిద్ధమైనారు. కావున తాము మదీనా నుండి వెళ్ళిపోవుటకు సిద్ధముగా ఉన్నామని , సురక్షితముగా వెళ్ళుటకు తమకు ఒక అవకాశంను ఇవ్వాలని వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అభ్యర్థనను పంపించారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి అభ్యర్థనను అంగీకరించారు. ఈ క్రమంలోనే హుజూర్ (స) వారితో ఇలా అన్నారు. మీరు మదీనా నుండి వెళ్ళిపోండి, మీ ప్రాణాలు సురక్షితముగా ఉంటాయి. మీ ఒంటెలు మోయగల్గినంత సామాగ్రిని మీరు తీసుకొని వెళ్ళవచ్చును. ఆయుధాలను తీసుకవెళ్ళరాదు. ఇస్లాం మరియు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై యుద్ధాలు చేసేవారు, రక్తపాతం సృష్టించేవారు, యుద్ధ సంపదను

సమకూర్చుకునే వారు అని ఆరోపణలు చేయువారు ఈ ఘటనను పరిశీలించాలి. ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యూదులపై విజయం సాధించిన తరువాత కూడ, పదే పదే ఒప్పంద ఉల్లంఘనలకు పాల్పడుతూ, మదీనా రాజ్యానికి రాజుగా ఉన్నటు వంటి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనేక సార్లు హత్యచేయాలని కుట్రలు పన్నినప్పటికి, వ్యూహాలు రచించినప్పటికి, ఆయుధాలను చేతపట్టి తిరుగుబాటుకు పాల్పడుతున్నప్పటికి, ఆ ముట్టడి సమయంలో కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారికి మరొకసారి నూతన ఒప్పందం కుదుర్చుకోవాలని అవకాశాన్ని కల్పించినప్పటికి ఎంతో గర్వంతో, పొగరుతో ఆ సలహాను తిరస్కరించారు. ఇలాంటి వారు లొంగిపోయినప్పుడు వారికి ఎలాంటి కఠిన శిక్షను విధించిన కూడ అది తక్కువే అవుతుంది. అయినా కూడ శాంతి, సామరస్యతలను కోరుకునే మరియు మానవ జాతిపట్ల దయా, కరుణలను కల్గియున్నటు వంటి ఆ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మానవజాతి పట్ల అత్యద్భుతమైన మరియు అత్యున్నతమైన సుగుణాలను ప్రదర్శించారు. అనగా హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని శాంతిభద్రతలతో మదీనా నుండి సురక్షితముగా వెళ్ళిపోవుటకు అనుమతిని ఇచ్చారు. హుజూర్ (స) వారిపై ఎంతటి కరుణను కురిపించారనగా, మీరు తీసుకవెళ్ళగల్గినంత సామాగ్రిని కూడ తమ వెంట తీసుకవెళ్ళండి అని అనుమతిని ఇచ్చారు. కాని ఆయుధాలను మరియు యుద్ధ సామాగ్రిని మాత్రం వీడమని ఆదేశించారు.

మొత్తానికి తరువాత వివరాలు ప్రస్తావించబడును. యూదులు ఈ అవకాశాన్ని ఎంతగా ఉపయోగించుకున్నారనగా, వారు తమ ఇంటి గుమ్మాలను , కిటికీలను వేరుచేసుకొని సుమారు 600ల ఒంటెలపై సామాగ్రిని తీసుకవెళ్ళారు. అలా వారు వారి దుర్బుద్ధిని ప్రదర్శించారు. అంతేగాకా వారు తీసుకపోవడానికి వీలు లేని సామాగ్రిని సాధ్యమైనంత వరకు పూర్తిగా నాశనం చేయుటకు ప్రయత్నించారు. అంతేగాకా ముసల్మానులకు ఉపయోగ పడకూడదని వారు తమ ఇంటి కప్పులను మరియు గోడలను కూడ కూల్చివేశారు. ఇండ్లను కూడ కూల్చివేసి వెళ్ళారు. బనూ నజీర్ తెగ వారిని బహిష్కరిస్తూ వారిపై కొన్ని షరతులను విధించడం జరిగింది. ఆయా షరతులను గూర్చి ఈ విధమైన ప్రస్తావన లభిస్తుంది.

1) బనూ నజీర్ తెగకు చెందిన యూదులు మదీనా మునవ్వరను వీడి వారికి నచ్చిన చోటుకు వెళ్ళిపోవచ్చును. మొదటి నిబంధనే ఏమిటనగా బనూ నజీర్ తెగకు చెందిన వారు మదీనాను వీడాలి, వారికి నచ్చిన ప్రదేశానికి వెళ్ళిపోవచ్చును.

2) యూదులు మదీనా మునవ్వరను వీడుతున్న సమయంలో పూర్తిగా ఆయుధరహితముగా ఉండాలి. 3)ఆయుధాలు కాకుండా మిగిలిన సంపదలో వారి ఒంటెలు తీసుకవెళ్ళగలిగినంత సామాగ్రిని తీసుకవెళ్ళవచ్చును. 4) యూదులు తమ శక్తి మేరకు తగిన సామాగ్రిని తీసుకవెళ్ళిన తరువాత మిగిలిన చర, స్థిర ఆస్తులు ముసల్మానులకు చెందుతాయి.

బహిష్కరణను అమలు పర్చడం కోసం పర్యవేక్షణ మరియు యూదులు కొన్ని కారణాలను తెల్పడంను గూర్చిన వివరణ ఇలా గలదు. వాటిని గూర్చి ఇలా వ్రాయడం జరిగింది. బనూ నజీర్ తెగవారిని మదీనా మునవ్వరా నుండి వెళ్ళగొట్టు బాధ్యత హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజియల్లాహు తాలా అన్హుకు అప్పగించడం జరిగింది. ఆ సమయంలో యూదులు మరొక కారణంను విన్నవించు కున్నారు. అదేమనగా ఇక్కడి ప్రజలలో అధికులు తమ వద్ద ఋణాలు తీసుకున్నారు. వారు వారి వ్యవధి పూర్తిగా గడిచిన తరువాతనే తిరిగి చెల్లిస్తారు. కావున వారిని ఏమి చేయాలి?. వారి ఉద్దేశమేమనగా ఈ కారణంగా మదీనాలో మరికొన్ని రోజులు ఉండవచ్చును అని భావించారు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా అన్నారు. మీరు మీ వడ్డీని క్షమించివేయండి లేదా వడ్డీని తగ్గిస్తూ త్వరగా ఇవ్వమని చెప్పండి. అప్పుడు మీ అప్పు మీకు చెల్లించబడుతుంది. అందుకు నిబంధన ఏమిటనగా మీరు వడ్డీని రద్దు చేయాలి. మొత్తానికి ఇక్కడి నుండి వెళ్ళిపోవాలి. అబూ రాఫిఅ సల్లామ్ బిన్ అబీ హుఖైఖ అనే యూదుడు హజ్రత్ ఉసయ్యద్ బిన్ హుజైర్ రజి నుండి 120 దీనారులు సేకరించవలసి యుండెను. కావున అతడు 40 దీనారుల వడ్డీని తగ్గించి, మిగిలిన 80 దీనారులను తీసుకున్నాడు.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 54, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)** ఇలాంటి మరికొంత మంది కూడ ఉండి ఉండవచ్చును.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బహిష్కరణకు షరతులను విధించిన తరువాత అబూ రాఫిఅ బిన్ అబీ హుఖైఖ్ అనే యూదుడు హుయ్యా బిన్ అఖ్తబ్ అనే యూద నాయకుడితో ఇలా అన్నాడు. నీవు నాశనమైపోవుదువుగాకా!. ఇంతకంటే దుర్భర స్థితి రాకముందే నీవు ఇస్లాంను స్వీకరించుము. అందుకు హుయ్యా ఇంతకు మించిన దుర్భర స్థితి ఏముంటది?. అని అడిగాడు. అందుకు మన భార్య పిల్లలను బంధించడం జరుగుతుంది. మన వీరులను హత్య చేయడం జరుగుతుంది. మన సంపద ముసల్మానుల చేతికి వెళ్ళుతుంది. కాని నేడు మన సంపదను వీడి మన ప్రాణాలను కాపాడుకోవడం చాలా తేలిక. కాని ఒకవేళ మనం ఏదైన విపత్తును సృష్టించినచో దాని ఫలితము హత్య మరియు ఖైది చేయడమే అవుతుంది అని చెప్పాడు. అందుకు హుయ్యా ఈ విషయంను గూర్చి ఒకటి, రెండు రోజులు దీర్ఘముగా ఆలోచించాడు. ఆ తరువాత యామీన్ బిన్ ఉమైర మరియు అబూ సఅద్ బిన్ వహబ్ లు అతని తీవ్రమైన చింతనను చూసినపుడు వారిలో ఒకరు మరొకరితో ఇలా అన్నాడు. మీకు తెలుసా! నిస్సందేహముగా ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం ) అల్లాహ్ యొక్క సందేశహరుడు. మీరు ఏ విషయాన్ని గూర్చి ఎదురు చూస్తున్నారు?. మనం ఇస్లాంను స్వీకరించుదాము. మనకు తెలుసుకదా!. మన గ్రంథాల నుండి కూడ నిరూపితమైనది. కావున మనం ఇస్లాంను స్వీకరించి ముసల్మానులగా మారడమే చాలా ఉత్తమం. ఫలితముగా మన సంపద, మన ప్రాణాలు సురక్షితముగా ఉంటాయి. కావున వారు అర్థరాత్రివేళ తమ కోటల నుండి బయటికి వచ్చారు. ఇస్లామీయ సైన్యంలో చేరిపోయారు. అలా వారు ఇస్లాంను స్వీకరించి తమ ప్రాణాలను, సంపదను కాపాడుకున్నారు. అలా వారు ఇరువురు ముసల్మానులైనారు.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 55, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)**

యామీన్ బిన్ ఉమైర్ రజి తరువాత చాలా గొప్ప స్వచ్ఛమైన అనుచరుడిగా పేరు తెచ్చుకున్నారు. నిజం చెప్పదలచినచో ఏ రోజు అయితే బనూ నజీర్ తెగకు చెందిన అమ్రీ విన్ జహ్హాష్ అనే యూదుడు ఆంః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్య చేయాలని ఘోరమైన కుట్రను పన్నాడో అదే రోజున వారి మనస్సులో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అభిమానం నిండిపోయింది. ఈ అమ్రీ బిన్ జహ్హాష్ ఆ నూతన ముస్లిం అయినా యామీన్ బిన్ ఉమైర్ యొక్క పిన్నాన్న కుమారుడు. తరువాత ఆ నూతన ముసల్మానుడు మరొక వ్యక్తితో అమ్రీ బిన్ జహ్హాష్‌ను హత్య చేయించాడు. అతని స్వచ్ఛత, అభిమానంను గూర్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిసినప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లంను హర్షంను వ్యక్తం చేశారు.

**(సబీలుల్ హుదా వ రిషాద్, భాగం4, పేజి 323, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1993)(అల్ బదాయత్ వన్నిహాయత్ భాగం 5, పేజి 538, దారే హిజర్ 1997)**

చారిత్రక గ్రంథానికి చెందిన ఇదొక ఆధారము. యూదుల బహిష్కరణను గూర్చిన స్థితిని గూర్చి ఇలా లిఖించబడింది. యూదులు బహిష్కరించబడుతున్నప్పుడు తమ ఒంటెలపై భార్య పిల్లలతో పాటు ఒంటెలు తీసుకపోగలిగినంత సామాగ్రిని తమ వెంట తీసుకవెళ్ళారు. కేవలం ఆయుధాలను మాత్రమే వదిలివేసి వెళ్ళిపోయారు. వారితో పాటు మొత్తం 600ల ఒంటెలు గలవు. ప్రతి వ్యక్తి స్వయముగా తమ ఇంటిని కూలగొట్టుకొని, ఇంటికి చెందిన కలపను అనగా గుమ్మాలు మరియు కిటికీలు వంటి వాటిని కూడ వేరుచేసుకొని ఒంటెలపై తీసుకవెళ్ళారు. ఒక కథనములో ఇలా గలదు. వారు తమ ఇంటికి చెందిన స్థంబాలను మరియు పై కప్పును కూడ కూల్చివేశారు. వారు గుమ్మాలు, తలుపులు, కిటికీలు, కలుపతో చేసిన దిమ్మెలు, వాసాలు మొ॥ వాటిని కూడ తీసుకవెళ్ళారు. ఈర్ష్యా, అసూయ వలన వారి ఇంటి గోడలను కూడ కూల్చివేశారు. వారు వెళ్ళిపోయినా తరువాత వారి ఇండ్లు ఏ విధముగా కూడ ముసల్మానులకు ఉపయోగపడకూడదని అలా చేశారు.

**(సీరతుల్ హలబియ్యా, సంపుటి 2, పేజి 361, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2008)**

యూదులు తమ భార్య పిల్లలను తమ సవారికిచెందిన ఒంటెలపై కూర్చోబెట్టుకున్నారు. మిగిలిన ఒంటెలపై సామాగ్రిని మోపారు. వారు బహిష్కరించ బడుతున్న సమయంలో వారిలో ఎలాంటి తప్పిదపు భావాలు, సిగ్గు లాంటివేవి కనిపించలేదు. నిజానికి వారి గుండెలు ఈర్ష్య, ద్వేషాలతో నిండిపోయి ఉన్నాయి. వారి గుండెలలో మంట రాజేసుకున్నది. కాని వారికి ఏమి కాలేదన్నట్లుగా బయటికి ప్రదర్శించసాగారు. మొత్తానికి వారు తాము చాలా సంతోషంగా, ఆనందముగా మదీనా నుండి వెళ్ళుచున్నట్లుగా హావభావాలను వ్యక్తపరిచారు. వీరు ముందుగా బనూ హారిస్ బిన్ ఖజ్‌రజ్ తెగ వారి వద్ద నుండి ప్రయాణించారు. ఆ తరువాత జిసర్ అనే ప్రాంతాన్ని దాటివేశారు. ఆ తరువాత మదీనా మునవ్వర కు చెందిన

వీధుల నుండి ప్రయాణించసాగారు. జిసర్ అనే ప్రాంతం కూడ మదీనా మునవ్వరాకు చెందిన ఒక వ్యాపార కేంద్రము. మొత్తానికి వారు వారి భార్యపిల్లలను సింగారింప జేసి, ఒంటెలపై కూర్చోబెట్టారు. అలా ఒంటెలపై ప్రయాణిస్తున్న సమయంలో వారి వెంట పాటలు పాడుతూ, నాట్యాలు చేసే కొందరు నర్తకీమణులు కూడ ఉన్నారు. వారు తమ సంపదను ప్రజల ముందు ప్రదర్శింపజేస్తున్నారు. ప్రజలు వారిని చూసి అసూయ పడాలని భావించారు. అబూ రాఫిఅ తమ తోలు సంచిలో వెండి, బంగారంను నింపుకోని బయలుదేరినాడు. అతడు వాటిని పైకి ఎగరవేస్తూ ప్రజలతో ఇలా అన్నాడు. మేము ఈ ధనమును ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొవడం కోసం మరియు విజయాన్ని సాధించడం కోసం ఖర్చుచేయాలని ప్రోగుచేనాము. వారు పాటలు పాడుతూ కేరింతలు కొడుతూ వెళ్ళుచున్నారు. మంగళ వాయిధ్యాలు మ్రోగిస్తున్నారు. రెచ్చగొట్టు పద్యాలు పాడుతున్నారు. వెక్కిలి చేష్టలు చేశారు. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మూర్ఖత్వాన్ని చూసి చూడనట్లుగా వదిలివేశారు. ఇవన్ని చూసిన కూడ వాటిని పట్టించుకోలేదు. ఒకవేళ వారు మరే ఇతర జాతివారితో ఇలా ప్రవర్తించినచో బహుశా కప్పుకోవడానికి బట్టలు కూడ లేకుండ పారిపోయేలా శిక్షించేవారు.

**(దాయిరే మాఅరుఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 187, బజమే ఇక్బాల్ లాహొూర్ 2022) (మకాలాతే మదీనా మునవ్వరా, పేజి 142, కూర్పు ముహమ్మద్ ఫైజ్ అహ్మద్ ఓవైసీ, కితాబ్ ఖాని ఇమామ్ అహ్మద్ రజా).**

వారు సృష్టించిన పరిస్థితుల దృష్ట్యా, వారు వ్యవహరించిన విధానం దృష్ట్యా వారిని ఏమి తీసుకవెళ్ళకుండా కఠినముగా శిక్షించవలసింది. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కరుణా ప్రదమైన హృదయం వీటిని ఏమాత్రం పట్టించు కోలేదు.

బనూ నజీర్ వారు ఎక్కడ తమ నూతన జీవనాన్ని ప్రారంభించారు? అనే విషయాన్ని గూర్చి ఇలా లిఖించారు. బనూ నజీర్ తెగవారిని బహిష్కరించినప్పుడు వారిని అరబ్ దేశాలన్నింటిని నుండి వెళ్ళిపొమ్మని ఆదేశించలేదు. కేవలం వారిని మదీనా మునవ్వరా నుండే వెళ్ళిపొమ్మని ఆదేశించడం జరిగింది. మదీనా కాకుండా వారికి నచ్చిన చోట జీవించే అవకాశంను వారికి కల్పించడం జరిగింది. ఈ క్రమంలోనే వారిలో కొందరు సిరియా ప్రాంతమైన అజ్రిఆత్ వైపు వెళ్ళిపోయారు. కాని అధికులు మాత్రం ఖైబర్ ప్రాంతం వైపు వెళ్ళిపోయారు. ఈ ఖైబర్ ప్రాంతం మదీనా నుండి సుమారుగా 96 మైళ్ళ దూరంలో ఉన్నది. ఈ ద్వీపము లాంటి ప్రాంతం మొత్తం అరబ్‌కు చెందిన యూద వలసదారులకు ప్రధాన కేంద్రముగా మారిపోయింది. ఈ ఒక్క ప్రాంతంలోనే 10వేలకు పైగా యుద్ధ వీరులు ఉన్నారు. అంతేగాకుండా ఆ ప్రాంతంలో యూదులకు చెందిన చాలా కోటలు ఉన్నాయి. ఈ ప్రాంతం వ్యవసాయ పరమైన ఆధాయంతో తూలలూగుతున్నది. ద్వీపము రూపంలో ఉన్నటు వంటి అరబ్‌లోని యూదులందరు బనూ నజీర్ తెగకు నాయకత్వంను, ఆర్థిక సాయంను అందించుటకు సిద్ధముగా ఉన్నారు. ఎందుకనగా వీరు తమను తాము హజ్రత్ హారూన్ అలైహిస్సలాం వంశీయులకు చెందిన వారిగా చెప్పుకునేవారు. అంతేగాకా ఈ బనూ నజీర్ తెగవారు సంపన్నులే కాకుండా చురుకైన మేధాశక్తిని కల్గియుండేవారు. అందువలనే బనూ నజీర్ తెగవారు ఖైబర్‌కు చేరుకున్న తరువాత వారి యూదుల శక్తి, సామర్థ్యములు ఇంకా రెట్టింపు అయ్యాయి. వారిలో బనూ నజీర్ తెగకు చెందిన ప్రధాన నాయకుడు హుయ్యా బిన్ అఖ్తబ్, సల్లామ్ బిన్ అబీ హుఖైఖా మరియు కినాన బిన్ రబీ వంటి ప్రజలు ఉన్నారు. ఖైబర్ కుచెందిన యూదులు యుద్ధ నేర్పును, పటిమను బాగా కల్గియున్నవారు. యుద్ధ ప్రకారంగా చూసినచో ఖైబర్ ప్రజలు చాలా అనుభవం కలవారు. కాని బనూ నజీర్ తెగవారు యుద్ధ విషయంలో కాకుండా పాలన పరమైన రాజకీయ వ్యవహారాలలో ఆరితేరి ఉన్నారు. ఖైబర్‌కు చేరుకోవడంతోనే వారు అనగా బనూ నజీర్ తెగవారు చాలా సులువుగా తమను తాము పాలానాధికారులుగా ఆమోదింపజేసుకున్నారు. ఫలితముగా ఈ ఖైబర్ ముసల్మానుల కొరకు చాలా పెద్ద యుద్ధ కేంద్రముగా తయారైనది. **(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 57-58, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)**

బనూ నజీర్ తెగవారితో అన్సార్‌ల కుమారులు వెళ్ళిపోవడంను గూర్చి ఈ విధముగా పేర్కొనడం జరిగింది. బనూ నజీర్ తెగవారిలో నుండి కొంత మంది ప్రజలు మదీనా నుండి బయలుదేరి సిరియా ప్రాంతంలోని అజ్రిఆత్‌లో నివాసం ఏర్పర్చుకున్నారు. అక్కడికి వెళ్ళిన యూదులలో కొందరు అన్సార్ ముస్లింకు చెందిన కుమారులు కూడ ఉన్నారు. అందుకు గల కారణం. ఇస్లాం కంటే పూర్వపు సాంప్రదాయం ప్రకారం ఒకవేళ ఏ మహిళకైన సంతానం కలుగనిచో లేదా జన్మించిన నవశిషువు ప్రాణాలతో ఉండనిచో అలాంటి మహిళలు ఆ నాటి సాంప్రదాయం ప్రకారం ఒకవేళ ఈ సంతానం జీవించి యున్నచో వారిని యూదులుగా మార్చుతాము అని మొక్కులు మొక్కుకునేవారు. అలాంటి వారు కొందరు ఉన్నారు. వారు అన్సార్‌ల కుమారులే అయినప్పటికి ఆయా మొక్కుల వలన వారిని యూదులుగా మార్చడం జరిగింది. బనూ నజీర్ తెగకు చెందిన వారు మదీనాను విడిచి వెళ్ళుతున్న సమయంలో వారి తండ్రులు మేము మా కుమారులను వారితో పంపించము అని వాదించారు. అందుకు అల్లాహ్ తాలా వారి కోసం ఈ దైవవాణిని అవతరింప జేశాడు. సీరత్ హలబియలో ఈ విధముగా గలదు. అల్లాహ్ తాలా లా ఇక్రా హ్ ఫిద్దీన్ (బఖరహ్:257) ధర్మము విషయంలో ఎలాంటి బలవంతం లేదు అని అవతరింప జేశాడు.

**(సీరతుల్ హలబియ్యా, సంపుటి 2, పేజి 362, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 2008)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి కూడ ఈ విషయాన్ని గూర్చి ఇలా పేర్కొన్నారు. "బనూ నజీర్ తెగవారు ఎంతో అట్టహాసంగా, గొప్పగా, వైభవంగా తమ సామాగ్రిని తాము తీసుకోని వెళ్ళిపోయారు. ఈ క్రమంలో వారు తమ స్వహస్తాలతో తమ ఇళ్ళను నెలమట్టం చేశారు. ఆ తరువాత గుమ్మాలు, తలుపులు, కిటికీలు, దివిటెలు, దూళములు, వాసాలు అన్నింటిని తమతో తీసుకవెళ్ళారు. మరల ఇలా వ్రాసారు. వారు మదీనా నుండి ఊరేగింపుగా, ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ, నాట్యాలు చేస్తూ ఒక వేడుక సందడిలా వెళ్ళిపోయారు. కాని వారి యుద్ధ సామాగ్రి, స్థిర ఆస్తులను అనగా తోటలు వంటివి ముసల్మానులకు చిక్కినాయి. ఈ సంపద ఎలాంటి యుద్ధం జరుగకుండానే లభించినందున ఇస్లామీయ ధర్మశాస్త్రము ప్రకారం ఆ సంపదను పంచిపెట్టు అధికారం కేవలం అల్లాహ్ యొక్క ప్రవక్త (స)కు మాత్రమే యుండెను. కావున హుజూర్ (స) ఆ సంపదలో నుండి ఎక్కువ భాగంను ప్రస్థానం చేసి వచ్చిన పేద ముసల్మానులలో పంచిపెట్టారు. ఎందుకనగా వారి పోషణ బాధ్యతలు ముందు చేసుకున్న ఒప్పందం ప్రకారం ఇంకా అన్సార్‌ల ఆధాయంపైనే ఆధారపడి ఉన్నాయి. అలా వారికి పంచిపెట్టడం వలన ఒక విధముగా అన్సార్‌లు కూడ పరోక్షముగా ఆ యుద్ధ సంపదలో భాగస్వాములైనారు.

బనూ నజీర్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి గారి పర్యవేక్షణలో మదీనా నుండి వెళ్ళుతున్నప్పుడు కొందరు అన్సార్‌లు తమ కుమారులను వారితో వెళ్ళకుండా అడ్డుకోవాలని చూశారు. వారందరు వారి మ్రొక్కుల కారణంగా యూదులుగా మారిపోయారు. మరోవైపు బనూ నజీర్ తెగవారు వారిని తమ వెంట తీసుకవెళ్ళాలని చూశారు. కాని అన్సార్‌ల ఈ ఆకాంక్ష ఇస్లామీయ బోధనలు లా ఇక్రాహ్ ఫిద్దీన్ అనగా (ధార్మిక విషయంలో ఎలాంటి బలవంతం లేదు)కు వ్యతిరేకం కావున అందుకే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులకు వ్యతిరేకముగా మరియు యూదుల పక్షంలో తీర్మాణం చేశారు. ఏ వ్యక్తి అయితే తనను తాను యూదుడిగా భావించుకుంటాడో, మరియు యూదులతో కలిసి వెళ్ళాలనుకుంటాడో వారిని మేము అడ్డుకోము. ఆం బనూ నజీర్‌కు చెందిన వారిలో ఇద్దరు వ్యక్తులు తమ ఇష్టానుసారంగా ఇస్లాంను స్వీకరించి మదీనాలోనే ఉండిపోయారు. " ఈ విషయాన్ని ముందుగానే తెల్పడం జరిగింది.

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగవారిని సిరియా వైపు వెళ్ళమని సూచించారు. అనగా అరబ్‌లో ఉండకండి అని చెప్పారు. అయినా కూడ వారి కొంత మంది నాయకులు ఉదా॥ సల్లామ్ బిన్ అబుల్ హుఖైఖ్ మరియు కినాన బిన్ రబీఉ మరియు హుయ్యా బిన్ అఖ్‌తబ్ వంటి వారు తమ ప్రజలను తీసుకోని హిజ్జాజ్‌కు ఉత్తర దిశలో ఉన్నటు వంటి యూదుల ప్రముఖ నగరం ఖైబర్‌లో నివాసంను ఏర్పర్చు కున్నారు. ఖైబర్ నగర ప్రజలు కూడ వారిని ఎంతో గొప్పగా ఆహ్వానించారు. .....చివరికి వీరందరు కలిసి ముసల్మానులకు వ్యతిరేకముగా అతి భయంకరమైన ఉపద్రవాన్ని సృష్టిస్తూ ఒక భీకరయుద్ధానికి కారకులైనారు."

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 527-528)**

బనూ నజీర్ తెగవారి నుండి సేకరించబడిన సంపద ఫై సంపదగా పేర్కొన బడుతుంది. ఆ సంపదను ఎలా పంచిపెట్టారు? అనే అంశంను గూర్చి ఈ విధముగా లిఖించారు. బనూ నజీర్ తెగవారు వెళ్ళిపోయినా తరువాత వారి ఆయుధాలను, తోటలను, భూములను, ఇళ్ళను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ

ఆధీనంలోకి తీసుకున్నారు. ఆయుధాలలో 50 తల కవచాలు, 50 సాధారణ కవచాలు ఉన్నాయి. 340 ఖడ్గాలు ఉన్నాయి. ముసల్మానులకు లభించిన మొదటి ఫై సంపద. ఫై సంపద అనగా అవిశ్వాసులతో యుద్ధం చేయకుండానే లభించిన సంపద. (యుద్ధానికి ముందే అవిశ్వాసులు తమ సామాగ్రిని వీడి పారిపోవడం లేదా లొంగిపోవడం జరుగుతుంది) యుద్ధ సంపదలో 5వ భాగంను వేరు చేసినట్లుగా ఈ సంపదలో వేరు చేయరు. పూర్తి సంపదపై అధికారం కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు మాత్రమే ఉంటుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తాము కోరుకున్నచోట ఈ సంపదను ఖర్చు చేయవచ్చును. బనూ నజీర్ తెగవారితో యుద్ధం చేసే పరిస్థితి ఏర్పడలేదు. అంతకంటే ముందే అల్లాహ్ తాలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రభావంను శత్రువులపై ప్రదర్శించాడు. ఫలితముగా వారి హృదయాలు కంపించిపోయాయి. (శత్రువులు పారిపోయారు. ) ఆ విధముగా అల్లాహ్ తాలా తన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను వారి సంపదకు వారసుడిని చేశాడు. దీనినే ఫై సంపద అని అంటారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి సామాగ్రి మొత్తాన్ని ముసల్మానులలో పంచిపెట్టారు. తద్వారా వారు సత్కారములలో ఖర్చుచేయుటకు ముందుకు వచ్చేదరు. ఈ అంశంను గూర్చి అల్లాహు తాలా ఇలా తెలిపాడు. **వమా అఫాఅ ల్లాహు అలా రసూలిహీ మిన్‌హుం ఫమా అవ్ జఫ్‌తుమ్ అలైహి మిన్ ఖైలిన్ వ్వలా రికాబిన్ వ్వలాకిన్న ల్లాహా యుసల్లితూ రుసులహు అలా మన్ య్యషాఉ వల్లాహు అలా కుల్లి షైయిన్ ఖదీర్** (హషర్:7) అల్లాహ్ తాలా వారి సంపదను తమ ప్రవక్తకు బహుమానంగా అనుగ్రహించాడు. అందుకోసం మీరు మీ గుర్రాలను గాని, ఒంటెలను గాని పరుగెత్తించలేదు. కాని అల్లాహ్ తాలా తన ప్రవక్త వైభవాన్ని తాను కోరుకున్నవారిపై ప్రభావితం చేస్తాడు. అనగా ఎలాంటి యుద్ధం జరుగకుండా చేస్తాడు. అల్లాహ్ తాను కోరుకున్న దానిపై పూర్తి శాశ్వత అధికారంను కల్గియున్నాడు.

**(దాయిరే మాఅరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 189-190, బజమే ఇక్బాల్ లాహోర్ 2022)**

అన్సార్‌లు ప్రదర్శించిన అభిమానం మరియు త్యాగాల స్ఫూర్తి అసూయ పడేలా ఉన్నాయి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఫై సంపదను పంచిపెట్టు సమయంలో హజ్రత్ సాబిత్ బిన్ ఖైస్ బిన్ షమ్మాస్ తో ఇలా అన్నారు. మీ తెగవారందరిని నా ముందు సమావేశపర్చుము. అందుకు అతడు ఓ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖజ్‌రజ్ తెగవారా? అని అడిగాడు. అప్పుడు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సారులందరిని ఏకం చేయుము అని తెలిపారు. కావున వారు రజి ఔస్ మరియు ఖజ్‌రజ్ తెగలవారందరిని ఏకం చేశారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాను ప్రశంసించిన తరువాత అన్సార్‌లు ముహాజిర్లతో వ్యవహరిస్తున్న ఉత్తమ విధానంను ప్రస్తావించుతూ ఇలా అన్నారు. అనగా అన్సారులు ముహాజిర్లతో వ్యవహరిస్తున్న విధానంను గూర్చి ప్రస్తావించారు. ఆ తరువాత అన్సార్‌లతో ఇలా అన్నారు. ఒకవేళ మీరు కోరుకున్నచో బనూ నజీర్ తెగవారి నుండి లభించిన ఫై సంపదను మీలో మరియు ముహాజిర్ల మధ్య పంచిపెట్టగలను. అలా జరిగినచో ముహాజిర్లు ఇంకా మీ ఇళ్ళలోనే మరియు మీ సంపదపైనే ఆధారపడి జీవనాన్ని కొనసాగించవలసి వస్తుంది. ఒకవేళ మీరు సుముఖతను చూపినచో నేను ఫై సంపదను కేవలం ముహాజిర్లలోనే పంచిపెట్టగలను. అలా జరిగినచో ముహాజిర్లు మీ ఇళ్ళ నుండి వెళ్ళిపోతారు. అనగా ఇప్పటి వరకు మీరు మీ ఆస్తులను పరస్పరం పంచుకోని, అన్సార్‌ల నుండి ప్రయోజనం పొందుతున్న ముహాజిర్లు వేరుగా వెళ్ళిపోతారు. ఎందుకనగా వారికి కూడ స్వంత ఆస్తులు ఏర్పడుతాయి. అందుకు హజ్రత్ సఅద్ బిన్ ఉబాదహ్ రజి మరియు హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజిలు ఇలా విన్నవించుకున్నారు. మేము వారికి ఇచ్చిన సంపదను వారి వద్దనే ఉండనివ్వండి, పైగా బనూ నజీర్ తెగవారి నుండి లభించిన మొత్తం సంపదను కూడ ముహాజిర్ సోదరులలోనే పంచిపెట్టండి. మేము ఇచ్చిన ఆస్తులను కూడ వారికే చెందనివ్వండి, మరియు బనూ నజీర్ తెగవారి సంపదను అనగా ఫై సంపదను కూడ వారికే అప్పగించండి. ఈ అభిప్రాయంను వినగానే ముహాజిర్లు రజీనా వసల్లమ్‌నా యా రసూలుల్లాహ్ అనగా ఓ అల్లాహ్ ప్రవక్తా ! అందుకు మేము సంతోషిస్తున్నాము, వారి అభిప్రాయాన్ని అంగీకరిస్తున్నాము అని నినాదించారు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్సార్‌ల త్యాగంను మరియు అంకిత భావంను చూసి ఎంతో ఆనందించారు. ఆపై ఇలా దుఆ చేశారు. **అల్లాహుమ్మా అర్‌హమిల్ అన్‌సార వ అబ్‌నాఅల్ అన్‌సారి** అనగా ఓ అల్లాహ్ అన్సార్ మరియు వారి సంతానంను కరుణించుము.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఎక్కువ సంపదను ముహాజిర్లలోనే పంచిపెట్టారు. అన్సార్‌లలో కేవలం ఇద్దరు నిస్సహాయ అనుచరులకు మాత్రమే ఆ సంపదను పంచిపెట్టారు. ఆ ఇద్దరు అనుచరుల పేర్లు హజ్రత్ సహ్‌లి బిన్ హునైఫ్ మరియు హజ్రత్ అబూ దుజాన రజిలు. ఇబ్నే ఉయయినా ఇలా తెలిపారు. జొహరి తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్ తెగకు చెందిన సంపదను హజ్రత్ సహ్‌లి బిన్ హునైఫ్ మరియు హజ్రత్ దుజాన అన్సార్‌లకు కాకుండా మరే అన్సార్ అనుచరులకు పంచిపెట్టలేదు. ఎందుకనగా అన్సార్‌లలో వారు ఇరువురే నిస్సహాయ స్థితిలో ఉన్నారు. అందుకే వారికే పంచిపెట్టారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ సఅద్ బిన్ ముఆజ్ రజికు బిన్ అబీ హుఖీఖ్‌కు చెందిన ఖడ్గాన్ని బహుకరించారు. ఆ ఖడ్గానికి చాలా ప్రాముఖ్యత గలదు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ లిబ్నాన్ 1993)(అత్తభ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పనేజి 247, దారుల్ హయాఉత్తరాసుల్ అరబి బెహ్‌రూత్)**

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మిగిలిన సామాగ్రిని పేదవారిలో పంచిపెట్టారు, కొంత సామాగ్రిని ప్రవక్త (స) గారి పవిత్ర సతీమణుల ఖర్చుల కొరకు తమ కోసం ప్రక్కన పెట్టారు. ఒక కథనములో ఇలా గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బనూ నజీర్‌కు చెందిన తోటలలో నుండి వచ్చే ఆధాయంలో నుండే తమ పవిత్ర సతీమణులకు సంవత్సరం పాటు సరిపడ ఖర్చులను చెల్లించేవారు. హుజూర్ (స) పవిత్ర సతీమణుల సంవత్సరం పాటు ఖర్చులను చెల్లించేవారు. మిగిలిన ధనమును జిహాద్ కోసం, పేదల కోసం, అనాథల కోసం ఖర్చుచేసేవారు. బనూ నజీర్ తెగవారికి 7 తోటలు ఉండేవి. వాటి పర్యవేక్షణ బాధ్యతలు స్వతంత్ర బానిస అయినా హజ్రత్ అబూ రాఫిఅకు అప్పగించడం జరిగింది. అనగా వారు రజి ఆయా తోటలకు మేనెజర్‌గా కొనసాగేవారు. ఆ తోటల పేర్లు ఇలా గలదు. మీసబ్, సాఫీ, దలాల్, హుస్నా, బుర్ఖా, అఅవాఫ్, మరియు మష్‌రబ ఉమ్మే ఇబ్రాహీమ్.

**(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 191, బజమే ఇక్బాల్ లాహోర్ 2022)**

మొత్తానికి ఇక్కడితో బనూ నజీర్ యుద్ధంను గూర్చిన ప్రస్తావన ముగిసి పోతుంది. మరొక యుద్ధంను గూర్చి ఇన్షా అల్లాహ్ తదుపరి జుమాలో ప్రస్తావించెదను.

పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయుల కోసం ప్రత్యేకముగా దుఆలు చేస్తూ ఉండండి. అక్కడి పరిస్థితులు మెరుగుపడడం కోసం దుఆలు చేయండి. అల్లాహ్ తాలా పాకిస్తాన్‌లో సాధారణ పరిస్థితులను నెలకొల్పి, శాంతి భద్రతలను నెలకొల్పు గాకా!. అహ్మదీయులను రక్షించుగాకా!.

ప్రపంచవ్యాప్తముగా ఉన్నటు వంటి ముసల్మానుల కోసం కూడ సాధారణముగా దుఆలు చేస్తూ ఉండండి. వీరు కూడ నేటి కాలపు ఇమామును స్వీకరించి, తమ వైభవాన్ని తిరిగి పొందువారగుదురు గాకా!. ప్రపంచంలో ఒక యుద్ధ వాతవరణం నెలకొంటున్నది. దాని కోసం కూడ దుఆలు చేయండి. ప్రపంచ వ్యవహరిస్తున్న విధానంను చూసినచో తప్పకుండా యుద్ధం జరుగుతుందని తెలుస్తుంది. కాని అల్లాహ్ తాలా ప్రతీ అహ్మదీయుడిని, అమాయకులను ఆ యుద్ధాల దుష్ప్రభావాల నుండి కాపాడుగాకా!.

**129 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

---

**సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 129వ జల్సా సాలానా ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2024 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించారు, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.**

**( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)**

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను రెండు యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను. మొదటి యుద్ధం పేరు బదరుల్ మౌఉద్ యుద్ధం. ఇది హి|జ్రి 4వ సంవత్సరంలో జరిగింది. ఈ యుద్ధానికి బదరుల్ మౌఉద్, బదరుస్సానియా, బదరుల్ ఆఖిర్ మరియు బదరు స్సుఫ్రా అనే పేర్లు కూడ గలవు.

నుఅయిమ్ ప్రయాణపు సామాగ్రిని సిద్ధము చేసుకోని మదీనాకు బయలు దేరినాడు. అతడు ఉమ్రా చేసి తల వెంట్రుకలను తీయించుకున్నాడు. మదీనా వైపు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాడు. ముస్లింల సైన్యం మదీనా నుండి బయలుదేరడానికి ముందే అతడు వీలైనంత త్వరగా మదీనాకు చేరుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలో అతడు మదీనాకు చేరుకోని చూడగా ముసల్మానులు ఎంతో ఉత్సాహంతో, ఉత్తేజంతో జిహాద్ కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు

ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంకల్పంను , పట్టుదలను, మనోధైర్యంను చూశారు. ఫలితముగా వారిలో నెలకొన్ని భయాందోళన స్థితి పూర్తిగా మాయమైపోయింది. అంతేగాకా వారు ఉత్సాహంతో, ఉత్తేజంతో యుద్ధ సన్నహాలు వేగంగా కొనసాగించారు.

ముసల్మానులు వాగ్దానం ప్రకారం మైదానంనకు చేరుకున్నారు. కాని అబూ సుఫ్యాన్ మాత్రం ఖురైష్ నాయకులతో ఇలా అన్నాడు. నేను నుఅయిమ్ బిన్ మస్ఊద్‌ను పంపించాను. ముసల్మానులు బయలుదేరుటకు ముందే అతడు వారిలో భయాన్ని నింపుతాడు. అతడు చాలా ప్రయత్నిస్తున్నాడు. మనం నామమాత్రముగా ఒకటి లేదా రెండు రోజుల కోసం బయలుదేరుదాము. ఆ తరువాత మధ్యలో నుండే తిరిగి వచ్చేద్దాం అని అన్నాడు.

రెండవ యుద్ధం దూమతుల్ జందల్. ఈ యుద్ధం హి|జ్రి **5**వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో జరిగింది. దూమతుల్ జందల్ మదీనా నుండి సుమారు **450** కిలోమీటర్ల దూరంలో ఉన్నది. పూర్వకాలంలో ఈ దూరాన్ని **15** నుండి **17** రోజులలో పూర్తి చేసేవారు. ఈ ప్రాంతం మదీనాకు ఉత్తర దిశలో సిరియా సరిహద్దు సమీపంలోని త్రైయిన్ ప్రాంతంలో ఉన్నది. ఇక్కడ బనూ ఖజాఅ తెగకు చెందిన బనూ కల్బ్ అనే ప్రజలు ఉండేవారు. ఈ ప్రాంతం చాలా పెద్ద వ్యాపార కేంద్రం. ఈ కేంద్రానికి బనూ కల్బ్ వారే నిర్వాహకులుగా కొనసాగుతుండేవారు.

పాశ్చాత్య దేశాలలో ముసల్మానులకు వ్యతిరేకముగా ఉద్యమాలు కూడ ప్రారంభమైనాయి. వేగవంతమైనాయి. ఇకపై కూడ చాలా ఎక్కువగా ఉంటాయని అంచనా కల్గుతుంది. అందుకోసమే, ముసల్మానులు తమ జీవనం కోసం తగిన ఏర్పాట్లు చేసుకోవలసి ఉంటుంది. ఐక్యతను చాటిచెప్పవలసిన అవసరం ఉన్నది. తమ వ్యక్తి గత స్థితులను మార్చుకోవలసి యున్నది. వారు ఈ విషయాలను అర్థం చేసుకోనునట్లు అల్లాహ్ వారికి బుద్ధిని ప్రసాదించుగాకా!. ముసల్మాను దేశాలైన స్వీడన్ వంటివాటిలో ముసల్మానులే ముసల్మానులపై దాడులు చేస్తున్నారు. ఇందుకోసము కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిని కూడ శాంతియుతముగా కాపాడునుగాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ|జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 05 జులై 2024, ( 05 వఫా 1404 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

ఈ రోజు నేను రెండు యుద్ధాలను గూర్చి ప్రస్తావించెదను. మొదటి యుద్ధం పేరు బదరుల్ మౌఉద్ యుద్ధం. ఇది హి|జ్రి 4వ సంవత్సరంలో జరిగింది. ఈ యుద్ధానికి బదరుల్ మౌఉద్, బదరుస్సానియా, బదరుల్ ఆఖిర్ మరియు బదరు స్సుఫ్రా అనే పేర్లు కూడ గలవు.

**(అర్రహీఖుల్ మఖ్తూమ్, పేజి 312, 313, మక్తబతుర్రిషాద్ నాషిరూన్ 2000)**

ఈ యుద్ధం జరిగిన తేదిని గూర్చి విభిన్న కథనాలు ఉన్నాయి. ఇబ్నే హష్షామ్ మరియు ఇబ్నే ఇస్‌హాఖ్‌ల ప్రకారంగా చూసినచో ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హి|జ్రి 4వ సంవత్సరం షహబాన్ మాసంలో బదర్ వైపు ప్రయాణించారు.

**(సీరతున్నబవియ్యతు లి ఇబ్నే హష్షామ్, పేజి 618, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) (సీరతున్నబవియ్యతు ఇబ్నే ఇస్‌హాఖ్ పేజి 391, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2004)**

వాఖ్ది తెల్పిన ప్రకారంగా చూసినచో ఈ యుద్ధం హి|జ్రి 4వ సంవత్సరం జుల్ ఖాయిదా మాసపు నెలవంక కనిపించిన తరువాత జరిగింది. బదర్‌లో మొదటి జుల్ ఖాయిదా నుండి 8 జుల్ ఖాయిదా వరకు సంత కొనసాగుతుంది.

**(కితాబుల్ ముఘాజి వాఖ్ది సంపుటి 1, పేజి 324, 325, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్)**

మరొక కథనములో ఈ విధముగా గలదు. ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం షవ్వాల్ మాసంలో బదర్ వైపు ప్రయాణించారు. అనగా మదీనా నుండి బయలుదేరి జుల్ ఖాయిదా నెలవంక కనిపించిన రాత్రి వరకు బదర్ మైదానంనకు ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేరుకున్నారు. మొత్తానికి ఈ మూడు కథనాల దృష్ట్యా చూసిన కూడ ఈ యుద్ధం హి|జ్రి 4వ సంవత్సరంలోనే జరిగినట్లుగా తెలుస్తుంది. **(సీరతుల్ హలబియ్యా, సంపుటి 2, పేజి 373-374, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)**

కాని మాసంలో మాత్రం విభేదాలున్నాయి. హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు కూడ ఈ యుద్ధమును గూర్చి ఈ విధముగా వ్రాసారు. " హి|జ్రి 4వ సంవత్సరంలో షవ్వాల్ మాసపు చివరి రోజులలో ఆం హ|జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1500ల మంది అనుచరులతో కలిసి మదీనా నుండి బయలుదేరినారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హ|జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ , పేజి 529)**

ఈ యుద్ధానికి గల కారణాలను చూసినచో అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్ ఉహద్ యుద్ధం నుండి తిరిగి వెళ్ళుచూ " వచ్చే సంవత్సరం బదరుస్స్రఫా ప్రాంతంలో మీరు మరియు మేము కలుసుకుందాం. " బదర్ ప్రాంతాన్ని బదరుస్స్రఫా అని కూడ పిలుస్తారు. " మనం అక్కడ యుద్ధం చేద్దాం " అని బిగ్గరగా అరిచాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హ|జ్రత్‌ఉమర్ రజితో సరే ఇన్షా అల్లాహ్ అని సమాధానం ఇవ్వుము అని అన్నారు. అల్లామా బైజావీ మాత్రం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంయే స్వయముగా " ఇన్షా అల్లాహ్ " అని సమాధానం ఇచ్చారు అని వ్రాసారు. బదర్ మక్కా మరియు మదీనా ప్రాంతాల మధ్యలో ఉన్నటు వంటి ఒక ప్రాచుర్యం పొందిన బావి పేరు. ఈ బావి సుఫ్రా మరియు జార అనే లోతట్టు ప్రాంతంలో ఉన్నది. పైగా ఈ బదర్ మదీనా నుండి నైరుతి దిశలో సుమారు 150 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఇది ఆ ప్రాంతం యొక్క గుర్తింపు. మూర్ఖత్వపు కాలంలో ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం జుల్ ఖాయిదా మొదటి తేది నుండి 8వ తేది వరకు చాలా పెద్ద జాతర కొనసాగుతుండేది. చేయడానికి అబూ సుఫ్యాన్ ఎంతో గర్వముగా ఆ ప్రకటననైతే చేశాడు. కాని సమయం సమీపించినా కొద్ది అబూ సుఫ్యాన్ యుద్ధానికి వెనుకడుగు వేయసాగాడు. బయటికి మాత్రం అతడు చాలా పెద్ద సైన్యంను తీసుకోని హుజూర్ (స)పై దాడి చేయుటకు సన్నహాలు చేస్తున్నట్లుగా నటించసాగాడు. తద్వారా ఈ వార్త మదీనా వరకు చేరుకోని, అరబ్‌కు చెందిన ఇతర తెగల వారిలోకూడ విస్తరించాలని భావించాడు. ఫలితముగా ముసల్మానులు భయపడాలని చూశాడు. ఆ మధ్య

కాలంలోనే బనూ అష్జఅ తెగకు చెందిన ఒక వ్యక్తి నుఅయిమ్ బిన్ మస్వూద్ మక్కాకు వెళ్ళాడు. అతడు తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించాడు. అతడు ఆ సమయంలో మక్కాలో అబూ సుఫ్యాన్ ను కలిసాడు. ఆపై అతనితో ఇలా అన్నాడు. ముసల్మానుల యుద్ధం కోసం చేస్తున్న ఏర్పాట్లను గూర్చి మీకు తెలియజేయడం కోసమే నేను మక్కాకు వచ్చాను. నేను స్వయముగా వారిని చూశాను. వారి వద్ద అసంఖ్యామైన ఆయుధాలు, ఒంటెలు, గుర్రాలు ఉన్నాయి. వారు తమకు తోడుగా తమ మిత్రపక్షపు తెగలవారిని కూడ కలుపుకున్నారు. కావున వారు చాలా ఉత్సాహంగా, బలంగా దాడి చేయుటకు సిద్ధముగా ఉన్నారు. వినుము! నీవే స్వయముగా వారిని యుద్ధం కోసం రెచ్చగొట్టావు. ఇప్పుడు ఆ వాగ్దాన సమయం సమీపిస్తున్నది. కావున నీవు ఆ యుద్ధ మైదానంలో నీ వీరత్వపు ప్రతిభను చాటవలసి యున్నది. అందుకు అబూ సుఫ్యాన్ అతని మాటను దాటవేస్తూ ఇలా అన్నాడు. ఓ నుఅయిమ్! మా ప్రాంతం కరువు కాటకాలతో విలవిల లాడడాన్ని నీవు చూస్తున్నావు కదా!. చాలా కాలం నుండి వర్షాలు పడడం లేదు. చెరువులన్ని ఎండిపోయాయి. కంచెలలో పశువులకు మరియు సవారి జంతువులకు తినడానికి గడ్డిపోస కూడ లేదు. నలువైపుల అహార కొరత ఉన్నది. కావున ఈ కాలాన్ని ఇలాగే దాటవేయడంలోనే వివేకత ఉన్నది. ఈ కార్యక్రమములో నీవు కీలక పాత్రను పోషించగలవు. అతనిని సహాయం అడగడం జరిగింది. ఆ సహాయమేమనగా, నీవు మదీనాకు చేరుకోని మా పట్టుదలను గూర్చి మరియు మా సంఖ్యా బలంను గూర్చి ముసల్మానులకు ఎక్కువ ఎక్కువగా తెలియ జేయుము. చాలా విస్తృతముగా ప్రచారం చేయుము. తద్వారా మా విలువ కూడ ఉంటుంది. ముసల్మానులు భయపడి బదర్ వైపు రాకుండా ఉంటారు. అప్పుడు నుఅయిమ్ " అందుకు ప్రతిఫలంగా మీరు నాకు ఏమి ఇస్తారు? " అని అడిగాడు. అబూ సుఫ్యాన్ అందుకు ప్రతి ఫలంగా 20 ఒంటెలను ఇస్తానని చెప్పాడు. ఆ ఒప్పందాన్ని నుఅయిమ్ సంతోషంగా అంగీకరించాడు. ఆపై ఆ బహుమానంను సుహైల్ బిన్ అమర్‌కు అప్పగించుము. అప్పుడే నేను మీరు చెప్పిన పనికి వెళుతాను అని అన్నాడు. సుహైల్ అతని మిత్రుడు. అతడు నమ్మకంను కల్పించిన తరువాత నుఅయిమ్ తన పనికోసం బయలుదేరినాడు. ఇందుకోసం అతనికి చాలా వేగంగా పరుగెత్తే ఒంటెను కూడ ఇవ్వడం జరిగింది. తద్వారా తమ పన్నాగంను త్వరగా ఆచరరణలోకి తీసుకరావచ్చునని భావించారు.

**(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ (స) సంపుటి 7, పేజి 240, బజమే ఇఖ్బాల్ లాహోర్ 2022) (ఇట్లస్ సీరతున్నబవీ పేజి 216, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1424) (సబీలుల్ హుదా వర్రిషాద్ సంపుటి 4, పేజి 337, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)(ఘజ్వాతే నబవీ (స) పేజి 259, జావియ పబ్లిషర్స్ లాహోర్ 2018)**

నుఅయిమ్ ప్రయాణపు సామాగ్రిని సిద్ధము చేసుకోని మదీనాకు బయలుదేరినాడు. అతడు ఉమ్రా చేసి తల వెంట్రుకలను తీయించుకున్నాడు. మదీనా వైపు చాలా వేగంగా ప్రయాణిస్తున్నాడు. ముస్లింల సైన్యం మదీనా నుండి బయలుదేరడానికి ముందే అతడు వీలైనంత త్వరగా మదీనాకు చేరుకోవాలని చూస్తున్నాడు. ఈ క్రమంలో అతడు మదీనాకు చేరుకోని చూడగా ముసల్మానులు ఎంతో ఉత్సాహంతో, ఉత్తేజంతో జిహాద్ కోసం ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అతనిని చూడగానే ముసల్మానులు ఓ నుఅయిమ్ ! ఎక్కడి నుండి వస్తున్నావు? అని అడిగారు. అందుకు అతడు నేను ఉమ్రా చేసుకోని మక్కా నుండి వస్తున్నాను అని సమాధానం ఇచ్చాడు. మరల ముసల్మానులను అతనితో " అలాగైనచో నీకు అబూసుఫ్యాన్‌ను గూర్చి కూడ తెలిసి ఉంటుంది కదా?, అతని యుద్ధ ప్రయత్నాలు ఎలా ఉన్నాయి?" అని అడిగారు. అందుకు నుఅయిమ్ " అబూ సుఫ్యాన్ చాలా పెద్ద సైన్యమును ప్రోగు చేసుకున్నాడు. అరబ్ మొత్తాన్ని తనతో కలుపుకున్నాడు. అతడు చాలా అతిగా మాట్లాడినాడు. అతడు చాలా పెద్ద సైన్యాన్ని తీసుకోని వస్తున్నాడు. ఆ సైన్యాన్ని ఎదురించుట మీ వల్ల కాదు. కావున మీరు మదీనాలోనే ఉండడం శ్రేయస్కరం. యుద్ధం కోసం మదీనా నుండి బయటికి వెళ్లకండి. ఎందుకనగా అతడు చాలా పెద్ద సైన్యాన్ని తీసుక వస్తున్నాడు. ఆ సైన్యపు దాడి నుండి కేవలం పారిపోయి వచ్చిన వారు మాత్రమే ప్రాణాలతో ఉండగలరు. మీ నాయకులందరు హత్య చేయబడుతారు. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) కూడ ఆ గాయాలను భరించలేక పోతారు. మీరు మదీనా నుండి బయటికి వెళ్ళి మరణం నోటిలో తల దూర్చాలని అనుకుంటున్నారా?. విచారకరం! మీరు చాలా తప్పుడు నిర్ణయం తీసుకున్నారు. అల్లాహ్ ప్రమాణం! మీలో ఒక్కరైన ప్రాణాలతో బయటపడుతారా? అని ఆలోచిస్తున్నాను. చాలా నిరాశను గొల్పే మాటలను మాట్లాడినాడు. తద్వారా ముసల్మానులను భయభ్రాంతులకు గురి చేయాలనుకున్నాడు. అతడు ఎంతగా కల్పిత మాటలు వినిపించాడనగా, కొన్ని సార్లు అబూ సుఫ్యాన్ ఏర్పాటు చేసిన సైన్యంను గూర్చి చాలా ఎక్కువగా ఉన్నదని చెప్పాడు. కొన్ని సార్లు వారి వద్ద ఉన్నటు వంటి ఆయుధాలను గూర్చి మాట్లాడినాడు. కొన్ని సార్లు ఖురైష్ నాయకుల ఉక్రోషం, ఉద్వేగంను గూర్చి మాట్లాడినాడు. కొన్ని వారి భయంకరమైన యుద్ధ వ్యూహాలను గూర్చిమాట్లాడినాడు. అతడు ఎంతటి భయంకరముగా ఆయా వార్తలను వ్యాపింప జేశాడనగా, కొన్ని రోజులలోనే మదీనాలో ఉన్నవారందరు భయాందోళనలకు గురి కాసాగారు.

నుఅయిమ్ బిన్ మస్వూద్ రచించిన వ్యూహం ఫలించింది. బలహీన ముసల్మానులు ఆయా తప్పుడు ప్రచారాల వలన నిజంగా భయభ్రాంతులకు గురైనారు. చివరికి అలాంటి వారు ఏ విషయంను మాట్లాడిని నుఅయిమ్ బిన్ మస్వూద్ మాటలను బలపరుస్తూ మాట్లాడేవారు. ప్రతి సమావేశంలో అబూ సుఫ్యాన్ యొక్క సైన్యంను గూర్చి మరియు వారి తీవ్రమైన ఏర్పాట్లను గూర్చియే మాట్లాడుకునేవారు. ముసల్మానుల ఈ పరిస్థితిని చూసి యూదులు మరియు కపట విశ్వాసులు లోలోపల ఆనందించసాగారు. ఇక ఇస్లాంను విశ్వసించే వారి మనుగడయే పూర్తి అంతరించు పోవును అని ఒకరు మరొకరికి అభినంధనలను తెల్పుకోసాగారు.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 91, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)**

మదీనాలో ఏర్పడిని ఈ పరిస్థితులను చూసి హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తాలా అన్హు మరియు హజ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్హులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నారు. వారు ఇలా విన్నవించుకున్నారు. ఓ అల్లాహ్ ప్రవక్తా (స)! అల్లాహ్ తలా తన ధర్మమునకు విజయాన్ని ప్రసాదించును. తన ప్రవక్తకు గౌరవాన్ని చేకూర్చును. మనం మన జాతి ప్రజలతో వాగ్దానం చేశాము. ఆ వాగ్దానాన్ని భంగం చేయడానికి మేము ఇష్టపడడం లేదు, ఒకవేళ మనం యుద్ధ మైదానంనకు చేరుకోనిచో వారు అనగా అవిశ్వాసులు మనలను పిరికి వారిగా భావిస్తారు. మీరు వాగ్దానం ప్రకారం మైదానంలోకి ప్రవేశించండి. దేవుని ప్రమాణం! ఇందులో తప్పకుండా మనకు మేలు జరుగుతుంది అని అన్నారు. వారి ఉత్సాహంను చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం చాలా సంతోషించారు. ఆపై ఇలా అన్నారు. **వల్లజీ నఫ్సీ బి యదిహీ ల అఖ్‌రుజన్న వ ఇన్ ల్లం యఖ్‌రుజ్ మ ఇఅ అహదున్** అనగా నా ప్రాణాలు అరచేతిలో ఉన్నటు వంటి దేవుని ప్రమాణం! నాకు తోడుగా ఏ ఒక్కరు రాకున్న కూడ నేను తప్పకుండా యుద్ధ మైదానానికి వెళ్ళుతాను.

ముసల్మానులు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సంకల్పంను , పట్టుదలను, మనోధైర్యంను చూశారు. ఫలితముగా వారిలో నెలకొన్ని భయాందోళన స్థితి పూర్తిగా మాయమైపోయింది. అంతేగాకా వారు ఉత్సాహంతో, ఉత్తేజంతో యుద్ధ సన్నహాలు వేగంగా కొనసాగించారు.

**(దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 241-242, బజమే ఇఖ్బాల్, లాహోర్ 2022)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ బదరుల్ మౌవూద్ యుద్ధంను గూర్చి ఈ విధముగా పేర్కొన్నారు. " అబూ సుఫ్యాన్ బిన్ హర్బ్..... ఉహద్‌లో

| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



విజయం సాధించినప్పటికి, అతని వద్ద పెద్ద సంఖ్యలో సైన్యం ఉన్నప్పటికి అతని మనస్సు కీడును శంకించసాగింది. ఒకవైపు ఇస్లాంను అంతం చేయాలని కంకణం కట్టుకున్నప్పటికి ఇంకా పెద్దమొత్తంలో సైన్యం సిద్ధం కానంత వరకు ముసల్మానుల ముందకు వెళ్ళకూడదని భావించసాగాడు. ఈ క్రమంలో అతడు ఇంకా మక్కాలోనే ఉండి, ఇతర తెగలకు చెందిన నుఅయిమ్ అనే ఒక వ్యక్తిని మదీనాకు పంపించాడు. నీవు ఏదో ఒకటి చేసి, వారిని భయభ్రాంతులకు గురిచేసి, నిజాలు, అబద్ధాలు చెప్పి వారిని యుద్ధం కోసం మదీనా నుండి బయటికి రాకుండా చూడమని అతనికి చెప్పాడు. అందువలన ఆ వ్యక్తి మదీనాకు చేరుకున్నాడు. ఆపై ఖురైష్‌ల ఏర్పాట్లను గూర్చి, వారి బలంను గూర్చి, వారి ఉత్సాహంను గూర్చి కథలు కథలుగా అసత్యాలను చెప్పసాగాడు. అలా మదీనాలో ఒక ఆందోళన కరమైన వాతవరణాన్ని సృష్టించాడు. ఫలితముగా కొంత మంది బలహీన ముసల్మానులు యుద్ధంలో పాల్గొనడానికి కూడ భయపడసాగారు. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధంలో పాల్గొనాలని ప్రకటించారు. ఆపై ఇలా ప్రసంగించారు. మనం అవిశ్వాసుల చాలెంజ్‌ను స్వీకరించి, నిర్ణయిత సమయంలో బయలుదేరుతామని వాగ్దానం చేశాము. అందువలన మనం ఆ వాగ్దానంను వదిలివేయలేము. ఒకవేళ నేను ఒంటరిగా వెళ్ళవలసి వచ్చినను వెళ్ళుతాను. శత్రువుల ఎదుట నేను ఒంటరిగానే నిలబడుతాను. హుజూర్ (స) గారి ప్రసంగం విన్న తరువాత ప్రజల భయందోళనలు మాయమై పోయాయి. ఫలితముగా ముసల్మానులు ఎంతో ఉత్సాహంగా, స్వచ్ఛతతో హుజూర్ (స)తో పాటు యుద్ధ మైదానంలోకి వెళ్ళుటకు ఏర్పాట్లు చేసుకోసాగారు.

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 529)**

ఆ విధముగా మరల యుద్ధ సన్నహాలను ప్రారంభించారు. మొత్తానికి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అబూ సుఫ్యాన్ సైనిక ఏర్పాట్లను గూర్చిన సమాచారం అందిన తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం కపట విశ్వాసుల నాయకుడి కుమారుడు, స్వచ్ఛత, అంకిత భావం కల్గి, పటిష్టమైన విశ్వాసంను కల్గిన అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ బిన్ ఉబై బిన్ సులూల్‌ను మదీనాకు తమ ప్రతినిధిగా నియమించారు. మరొక కథనములో హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ రవాహ్‌ను అమీర్‌గా నియమించినట్లు గలదు. బహుశా వేరు వేరు పనుల కోసం ఈ ఇరువురిని నియమించి ఉండవచ్చును. లేదా కథకుడికి అబ్దుల్లాహ్ అనే పేరు వలన పొరపాటు కల్గియుండవచ్చును. అందుకే కొందరు అబ్దుల్లాహ్ బిన్ అబ్దుల్లాహ్ అని పేర్కొన్నారు. మరి కొందరు అబ్దుల్లాహ్ బిన్ రవాహ్ అని పేర్కొన్నారు. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ పతాకంను హజ్రత్ అలీ రజికు అప్పగించారు. ఆపై 1500ల మంది అనుచరులతో కలిసి బదర్ మైదానం వైపు బయలుదేరినారు. ఆ సైన్యంలో 10 మంది గుర్రపు స్వారీలు ఉన్నారు. ఒక గుర్రము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కోసం ప్రత్యేకించబడింది. ఆ తరువాత హజ్రత్ అబూబకర్ రజి, హజ్రత్ ఉమర్ రజి, హజ్రత్ అబూ ఖతాదహ్ రజి, హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి, హజ్రత్ మిఖ్దాద్ బిన్ అస్వద్ రజి, హజ్రత్ హుబాబ్ బిన్ ముంజిర్ రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజి, హజ్రత్ అబ్బాద బిన్ బిషర్ రజిల వద్ద కూడ గుర్రాలు ఉన్నాయి. ముసల్మానులు తమ వ్యాపార సంపదతో బదర్ మైదానంనకు బయలుదేరినారు. జుల్ ఖాయిద్ మాసపు నెల వంక కనిపించిన రోజున ముసల్మానులు బదర్‌కు చేరుకున్నారు. చూడడానికి ముసల్మానులు అబూ సుఫ్యాన్ మరియు అతని సైన్యంతో యుద్ధం చేయడానికి బయలుదేరినారు. కాని వారు తమతో వ్యాపార సంపదను మరియు సామాగ్రిని తీసుకోని బయలు దేరడాన్ని చూసినచో వారి సంకల్పం మరియు నమ్మకం, పటిష్ట విశ్వాసం మనకు కనిపిస్తుంది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచనలు లేదా సలహాల మేరకే ముసల్మానులు వ్యాపార సంపదను తీసుకోని బయలుదేరవచ్చును. అంతేగాకా అబూ సుఫ్యాన్ యుద్ధానికి రాకపోవచ్చును లేదా భయంకరమైన ఓటమిని చవిచూసి పారిపోవును, కావున ఆయా తేదిలలోనే అక్కడ జాతర నిర్వహించబడుతుంది కావున ముసల్మానులు అక్కడ అమ్మకాలు, కొనుగోలు చేస్తూ వ్యాపారం నుండి ప్రయోజనం కూడ పొందవచ్చునని భావించి ఉంటారు. నిజానికి అలాగే జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాగ్దానం మేరకు బదర్ మైదానంలో అబూ సుఫ్యాన్ కోసం ఎదురు చూస్తున్నారు. ఆ క్రమంలోనే మఖ్షి బిన్ అమర్ జమ్రీ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకున్నాడు. ఇతడు బనూ జమ్రా తెగకు చెందిన నాయకుడు. హిజ్రి 2వ సంవత్సరంలో ఈ తెగవారికి మరియు ముసల్మానుల మధ్య ఒక ఒప్పందం జరిగింది. ఆ ఒప్పందమేమనగా హుజూర్ (స) బనూ జమ్రా తెగవారిపై దాడి చేయరు. అదే విధముగా బనూ జమ్రా తెగవారు కూడ హుజూర్ (స)కు వ్యతిరేకముగా ఏలాంటి కార్యకలాపాలు చేయరు. మరేలాంటి కార్యకలాపాలలలో పాల్గొనరు. హుజూర్ (స) కు చెందిన ఏ శత్రువుకు సహాయం చేయరు. కావున అతడు ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం! మీరు ఈ చెలిమ వద్ద ఖురైష్‌లతో యుద్ధం చేయడానికి వచ్చారా? అతని మాటల ద్వారా ఆ వ్యక్తి ఖురైష్‌ల పట్ల అభిమానంను కల్గియున్నాడని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అర్థం చేసుకున్నారు. అందుకు హుజూర్ (స) అవును అని పలికారు. ఆ తరువాత ఓ జుమ్రా సోదరుడా! ఒకవేళ నీవు కోరుకున్నచో మీరు మాతో చేసుకున్న మరియు మేము మీతో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేసుకోని పరస్పరం యుద్ధం చేద్దాం రండి. చివరికి అల్లాహ్ తాలా మన ఇరువురిలో ఒకరి పక్షంన తీర్మాణం చేయును అని అన్నారు. అందుకు మఖ్షి ఇలా అన్నాడు. ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ! దేవుని ప్రమాణం! మాకు మీతో యుద్ధం చేయవలసిన అవసరమే లేదు అని అన్నాడు.


**(సీరతుల్ హలబియ్యా, సంపుటి 2, పేజి 374, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2022)(అట్లస్ సీరత్ నబ్వీ పేజి 202, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1424)( దాయిరే మాఅరిఫ్ సీరత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 242-244, బజమే ఇక్బాల్ లాహోర్ 2022)(సీరతున్నబవియ్య లి ఇబ్నే హుషామ్ పేజి 618, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001)**

ఈ సమావేశం ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో వివేకవంతముగా, ధైర్యముగా ఆ తెగవారికి మేము బలహీనులము, పిరికి వారమని మీతో ఒప్పందం చేసుకోలేదని తెల్పిచెప్పారు. ఉహద్ యుద్ధం తరువాత అనేక తెగల వారు ముసల్మానులను బలహీనులుగా భావించి వారిపై దాడి చేయుటకు ఏర్పాట్లు చేసుకోసాగారు. అలాంటి వారికి కూడ హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో వివేక వంతముగా, విజయవంతముగా ముసల్మానుల ధైర్య సాహసాలను, శక్తి సామార్థ్యముల ప్రభావంను గూర్చి తెలియజేశారు.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 97, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)**

ముసల్మానులు వాగ్దానం ప్రకారం మైదానంనకు చేరుకున్నారు. కాని అబూ సుఫ్యాన్ మాత్రం ఖురైష్ నాయకులతో ఇలా అన్నాడు. నేను నుఅయిమ్ బిన్ మస్‌ఊద్‌ను పంపించాను. ముసల్మానులు బయలుదేరుటకు ముందే అతడు వారిలో భయాన్ని నింపుతాడు. అతడు చాలా ప్రయత్నిస్తున్నాడు. మనం నామమాత్రముగా ఒకటి లేదా రెండు రోజుల కోసం బయలుదేరుదాము. ఆ తరువాత మధ్యలో నుండే తిరిగి వచ్చేద్దాం. ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధం కోసం బయటికి రానిచో మనం ఎంతో గర్వముగా " మేము ఆ ప్రాంతానికి వెళ్ళాము కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులే రాలేదు " అని ప్రచారం చేద్దాం. అలా మనకు విజయం చేకూరుతుంది. ఒకవేళ వారు యుద్ధం కోసం బయలు దేరినచో ఇది కరువు కాలం. సుభిక్ష కాలంలో యుద్ధం చేయడం మన ఇరువురికి శ్రేయష్కరం అని సందేశాన్ని పంపించి తిరిగి వచ్చేద్దాం. అందుకు ఖురైష్‌లు కూడ చాలా మంచి అభిప్రాయం అని కొనియాడారు. ఆ తరువాత ఖురైష్‌ల సైన్యం అబూ సుఫ్యాన్ నాయకత్వంలో మక్కా నుండి బయలు దేరింది. వారి సంఖ్య 2000 వరకు గలదు. వారిలో 50 మంది గుర్రపు స్వారీలు ఉన్నారు. ఈ సైన్యం మర్రుజ్జహ్‌రాన్‌లోని మజన్నహ్ పేరు గల చెలిమ వద్ద గుడారాలను వేసుకున్నది. ఈ మర్రు జ్జహ్‌రాన్ మక్కా నుండి 22 కిలో మీటర్ల

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

దూరంలో ఉత్తర దిశలో ఉన్నది. కరువు కాటకాల వలన ఖురైష్‌ల ఆర్థిక పరిస్థితి నిజానికి చాలా ఇబ్బంది కరముగానే ఉన్నది. వారి ఆధాయ మార్గాలు కూడ తగ్గిపోయాయి. అందుకే వారికి నిర్ణయిత సమయంలో మరియు నిర్ణయిత ప్రదేశానికి చేరుకోవడానికి ధైర్యం సరిపోవడం లేదు. అనగా బదర్ మైదానంనకు చేరుకోవడానికి. కేవలం అవమానపు భయంతోనే వారు సైన్యంతో బయలుదేరినారు. వారి సైన్యాధ్యక్షుడు మక్కా నుండే పిరికితనంతో, భారంగా ప్రయాణించసాగారు. వారు పదే పదే ముసల్మానులతో జరిగే యుద్ధంనుగూర్చి ఆలోచిస్తూ ఫలితాలను అంచనా వేసుకోసాగారు. వారు భయంతో కపించుచున్నారు. మర్రు జ్జహ్‌రాన్ చేరుకోనే వరకు వారి ఉన్న ధైర్యం కూడ మాయైపోయింది. కావున వారు తిరిగి వెళ్ళుటకు కారణాలను అన్వేషించసాగారు. చివరికి వారు తమ సైన్యాన్ని తీసుకోని తిరుగు ప్రయాణం చేయడానికి, అందుకు గల కారణాన్ని తెల్పడానికి నిలబడ్డారు. అతడు ఇలా అన్నాడు. ఓ ఖురైష్ ప్రజలారా! మీ కోసం సుభిక్ష కాలం మరియు వర్షాకాలం యుద్ధం చేయడానికి చాలా అనుకూలమైనది. ఫలితముగా మీరు జంతువులను కూడ మేపగలరు, మరియు మీరు కూడ వాటి పాలను త్రాగగలరు. ప్రస్తుతం కరువు సంభవిస్తున్నది. కావున నేను తిరిగి వెళ్ళుచున్నాను, మీరు కూడ నాతో పాటు మక్కాకు తిరుగు ప్రయాణం ప్రారంభించండి. అబూ సుఫ్యాన్ యొక్క ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించకుండానే అందరు తిరుగు ప్రయాణం ప్రారంభించారు. ఎవరు కూడ ముందుకు వెళ్ళుదాము, ముసల్మానులతో యుద్ధం చేద్దాం అని సలహా ఇవ్వలేదు. దీని ద్వారా కూడ తెలియునదేమనగా, సైన్యం మొత్తం మీద ముసల్మానుల ప్రతాప ప్రభావం పని చేసింది.

**(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 7, పేజి 95-96, దారుస్సలాం రియాజ్ హిజ్రి 1435)**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వాగ్దానం మేరకు అబూ సుఫ్యాన్ కోసం ఎదురు చూస్తూ 8 రోజులు బదర్‌లోనే వేచి ఉన్నారు. ఆ తరువాత తిరిగి మదీనాకు చేరుకున్నారు. హుజూర్ (స) ఈ యుద్ధం కోసం మొత్తం 16 రోజులు మదీనా బయట ఉన్నారు. శత్రువు పోరాడుటకు ముందుకు రావడానికి సహసించలేదు. ఈ విషయం ఎంతో స్పష్టముగా చర్చించబడింది. ముసల్మానుల ధైర్యం ఇంకా పెరిగింది. ఆ ప్రాంతంలో ఉన్నటు వంటి కొంత మంది తెగలవారు ఖురైష్‌ల వైపు మొగ్గు చూపుతుండేవారు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో స్పష్టముగా వారికి తాము వచ్చిన సంకల్పంను గూర్చి విడమర్చి తెలియ జేయడం వలన వారు కూడ అణిపోయారు. బదర్‌కు చెందిన కొంత మంది వ్యాపారులు వ్యాపారం ముగిసిన తరువాత మక్కాకు చేరుకున్నారు. అబూ సుఫ్యాన్‌కు ముసల్మానుల పటిష్టమైన ఏర్పాట్లను గూర్చి తెలియజేశారు. అబూ సుఫ్యాన్ మరియు అతని మిత్రులు తమ పిరికి తనం మరియు వాగ్దానం భంగాన్ని గూర్చి చాలా సిగ్గు పడ్డారు. ఈ ప్రయత్నంలో నిజానికి ఆచరణాత్మక యుద్ధం జరగకపోయినా ముసల్మానుల గౌరవం, నమ్మకం, విశ్వసనీయత పెరిగింది. శత్రువులు పూర్తిగా ప్రభావితులైనారు, భయాందోళనలకు గురైనారు.

**(కితాబుల్ మఘాజి వాఖ్రీ, సంపుటి 1, పేజి 324, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004)(దాయిరే మాఆరిఫ్ సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7 పేజి 248, బజమే ఇక్బాల్ లాహొర్ 2022)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విషయాన్ని గూర్చి ఇలా వ్రాసారు. “ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 1500 మంది అనుచరులతో కలిసి మదీనా నుండి బయలుదేరినారు. మరోవైపు అబూ సుఫ్యాన్ 2000ల మంది సైనికులతో మక్కా నుండి బయలుదేరినాడు. కాని దేవుని విధిరాత వలన జరిగినదేమనగా, ముసల్మానులు వాగ్దానం ప్రకారం బదర్‌కు చేరుకున్నారు. కాని ఖురైష్‌ల సైన్యం కొంత దూరం ప్రయాణం చేసి తిరిగి మక్కాకు బయలుదేరింది. ఆ ఘటన ఇలా చోటు చేసుకున్నది. అబూ సుఫ్యాన్ నుఅయిమ్ అనే వ్యక్తి ద్వారా చేయించిన ప్రయత్నం ఫలించలేదని తెలిసినప్పుడు అతని మనస్సులో భయం పట్టుకున్నది. అందువలన తన సైనికులతో ఇది కరువు కాలం, ప్రజలు ముందే ఇబ్బందులకు గురి అయ్యారు. అందుకే యుద్ధం చేయడానికి ఇది సరైన సమయం కాదు, వర్షాలు పడి పచ్చదనం నిండుకున్న సమయంలో ఎక్కువ ప్రయత్నాలు చేసి మదీనాపై దాడి చేద్దాం అని వారికి నచ్చజెప్పి వారిని మార్గ మధ్యలో నుండే మక్కాకు తీసుకవెళ్ళాడు. కాని ఇస్లామీయ సైన్యం 8 రోజుల వరకు బదర్ ప్రాంతంలోనే ఉన్నది. ఆ ప్రాంతంలో ప్రతి సంవత్సరం జుల్ ఖాయిదా మాసంలో సాధారణముగా జాతర నిర్వహించబడుతుంది. కావున ఆ రోజులలో చాలా మంది అనుచరులు ఆ జాతరలో వ్యాపారం చేసిచాలా లాభాలను పొందారు. ఈ క్రమంలో వారు 8 రోజులలో తమ యుద్ధ సంపద మొత్తానికి రెట్టింపును సాధించారు. జాతర ముగిసిన తరువాత కూడ ఖురైష్‌ల సైన్యం రాకపోవడంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బదర్ నుండి బయలుదేరి తిరిగి మదీనాకు చేరుకున్నారు. ఖురైష్‌లు మక్కాకు చేరుకోని మదీనాపై దాడి చేయడానికి ఏర్పాట్లను ప్రారంభించారు. ”

(సీరత్ ఖాతమున్నబియ్యాన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ పేజి 529-530)

ఖురైష్‌లు మక్కాకు తిరిగి వెళ్ళి తమకు జరిగిన అవమానంను దూరం చేసుకోవడం కోసం మరియు ముసల్మానులకు నష్టాన్ని కల్గించడం కోసం మరల యుద్ధానికి చెందిన ఏర్పాట్లు ప్రారంభించారు. మొత్తానికి ఈ యుద్ధం ఈ ఫలితాన్ని ఇచ్చింది.

రెండవ యుద్ధం దూమతుల్ జందల్. ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో జరిగింది. దూమతుల్ జందల్ మదీనా నుండి సుమారు 450 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. పూర్వకాలంలో ఈ దూరాన్ని 15 నుండి 17 రోజులలో పూర్తి చేసేవారు. ఈ ప్రాంతం మదీనాకు ఉత్తర దిశలో సిరియా సరిహద్దు సమీపంలోని త్రైయిన్ ప్రాంతంలో ఉన్నది. ఇక్కడ బనూ ఖజాఅ తెగకు చెందిన బనూ కల్బ్ అనే ప్రజలు ఉండేవారు. ఈ ప్రాంతం చాలా పెద్ద వ్యాపార కేంద్రం. ఈ కేంద్రానికి బనూ కల్బ్ వారే నిర్వాహకులుగా కొనసాగుతుండేవారు.

**(దాయిరే మాఆరిఫ్, సీరత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 249, బజమే ఇఖ్బాల్ లాహొర్ 2022)**

దూమతుల్ జందల్ పేరుకు గల కారణాలను చూసినచో అక్కడ ఒక ప్రత్యేకమైన రాళ్ళతో నిర్మించిన ఒక కోట గలదు. ఆ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు గుండ్రని రాళ్ళు చాలా పెద్ద ఎత్తున ప్రోగు అవుతుంటాయి. అందువలనే దానిని దుమత్ అనే పదంతో పిలుస్తారు. అంతేగాకుండా, హజ్రత్ ఇస్మాయిల్ అలైహిస్సలాం గారి ఇరువురు కుమారులు దూమ మరియు దూమాన్‌ల వైపు ఈ నగరాన్ని సూచిస్తుంటారు. ఈ కారణంగా కూడ ఈ ప్రాంతాన్ని దూమతు అని పిలుచుకుంటారు. ఇక్కడ జరిగిన యుద్ధంను గూర్చి మరియు తేదిలను గూర్చి ఇలా పేర్కొన్నారు. రచయితలు మరియు చరిత్రకారులందరి దృష్టిలో ఈ యుద్ధం హిజ్రి 5వ సంవత్సరం రబీఉల్ అవ్వల్ మాసంలో 25వ తేదిన జరిగినది.

**(దాయిరే మాఆరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 249-250, బజమే ఇక్బాల్ లాహొర్ 2022)**

ఈ యుద్ధానికి గల కారణాలను గూర్చి ఇలా లిఖించారు. ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలను చూసినచో అవి సుమారుగా మదీనా మరియు హిజ్జాజ్ ప్రాంతాల చుట్టు ప్రక్కల వరకే పరిమితమై ఉన్నాయి. ఈ యుద్ధం మాత్రమే ఇప్పటి వరకు మదీనా నుండి 15 రోజుల దూరంను ప్రయాణించి రోమన్ సామ్రాజ్యపు రాష్ట్రమైన సిరియా సరిహద్దున ఉన్నటువంటి ప్రాంతంలో జరుగుతుంది. దీనికి గల కారణాలను చూసినచో ముసల్మానుల నుండి పదే పదే ఓటమిని చవి చూస్తూ, పెరుగుతున్న ముసల్మానుల ప్రభావంను గమనిస్తూ ఇస్లాం శత్రువులు ఇస్లాంను నామ రూపాలు లేకుండా చేయడానికి అవకాశాన్ని అన్వేషించసాగారు. అందుకు అనుగుణముగా కార్యాచరణను నిర్వహించుటకై మదీనా నగరానికి ఉత్తర దిశలో చిట్ట చివర ఉన్నటు వంటి సిరియా సరిహద్దును ఆనుకోని ఉన్నటు వంటి దుమతుల్ జందల్ చుట్టూ ఉన్నటు వంటి తెగవారు ఇస్లామీయ ప్రభుత్వానికి చాలెంజ్ విసురుతూ ఒక పెద్ద సైన్యాన్ని తయారు చేయడం ప్రారంభించారు. తాము దాడి చేస్తామని చాలెంజ్ కూడ చేశారు. ఈ క్రమంలోనే వీరు వ్యాపార బృంధాలను దోచుకునేవారు. కేవలం చాలెంజ్‌యే కాకుండా ఒక రకమైన అల్లరులను కూడ సృష్టించసాగారు. అనగా వ్యాపార బృంధాలను దోచుకోవడమే కాకుండా వారి చేతికి చిక్కిన ముసల్మానులను బాధించేవారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు దోమతుల్ జందల్‌లో ఆ తెగలవారు చేస్తున్న అన్ని దుశ్చర్యలను గూర్చి సమాచారంను అందించడం జరిగింది. అందువలన దోమతుల్ జందల్ చుట్టు ఉన్న తెగలవారు ఒక పెద్ద సైన్యాన్ని తయారు చేసి మదీనాపై దాడి చేయడానికి ముందే ఆ ప్రాంతానికి చేరుకోని వారిని చెల్లాచెదురు చేయాలని, వారి సైనిక ఏర్పాట్లను విచ్చిన్నం చేయాలని, అదే విధముగా వ్యాపార బృంధాలను క్షేమముగా సిరియా వరకు చేరునట్లు తగిన ఏర్పాట్లు చేయాలని తీర్మానించారు.

**(ఘజ్వాత్ వ సరాయ పేజి 244-245, ఫరీదియ పబ్లికేషర్స్ సాహెవాల్ 2018)**

ఇందుకోసం చేయబడిన తయారీని గూర్చి ఇలా లిఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సైన్యాన్ని సిద్ధం చేసి, బయలు దేరాలని ఆదేశించారు. ఆ సమయంలో మదీనాలో హజ్రత్ సబాఅ బిన్ ఉర్ఫుత ఘిఫారీ రజిను తమ ఉ

ఉప అధికారిగా నియమించారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం 1000 మంది అనుచరులతో కలిసి బయలుదేరినారు. హుజూర్ (స) రాత్రివేళ ప్రయాణించేవారు, పగలు ఎవరికి కనిపించకుండా ఉండేవారు. బనూ ఉజ్రా తెగకు చెందిన ఒక వ్యక్తి దారి చూపడానికి హుజూర్ (స)కు తోడుగా ఉన్నాడు. ఆ వ్యక్తి పేరు మజ్కూర్. అతడు మార్గం చూపడంలో చాలా నేర్పు గలవాడు. అతడు వేగంగా బయలుదేరినాడు. పైగా అతడు ఈ ప్రయాణం కోసం ప్రజలు ఎక్కువగా నడవని దారిని ఎంచుకున్నాడు. అందుకు కారణం శత్రువులకు ఈ విషయం గూర్చి తెలువకుండా ఉండడమే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దూమతుల్ జందల్‌కు సమీపంనకు చేరుకోగానే దారి చూపే ఈ వ్యక్తి ఇది బనూ తైమీమ్ కు చెందిన కంచె, ఇక్కడే వారి ఒంటెలు, జంతువులు పచ్చికను మేస్తాయి, మీరు ఇక్కడే ఉండండి. నేను వెళ్ళి పూర్తి విషయాలను తెలుసుకోని వస్తాను అని అన్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మంచిది వెళ్ళుము అని అనుమతినిచ్చారు. అలా ఉజ్రీ ఒక్కడే సమాచారంను సేకరించడం కోసం వెళ్ళాడు. చుట్టు ప్రక్కల జంతువులు, మేకల ఆనవాళ్ళను గుర్తించాడు. వారు ఉన్నటు వంటి గడీలను కూడ గమనించి, తిరిగి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు చేరుకోని వారికి చెందిన సమాచారాన్ని తెలియజేశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి బయలుదేరినారు. వారి జంతువులు మరియు అక్కడ దాచుకున్న వారిపై ఒక్కసారిగా దాడి చేశారు. ఆయా తెగల వారిలో కొందరు పట్టుబడ్డారు, మరికొందరు పారిపోయారు. దోమతుల్ జందల్ ప్రజలు అక్కడ దాక్కున్నారు. యుద్ధానికి సంబంధించిన సన్నహాలను గోప్యముగా చేస్తుండేవారు. మొత్తానికి వారందరు చెల్లాచెదురైనారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి మైదానాలలో శిభిరాలను ఏర్పాటు చేశారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడ కొన్ని రోజుల వరకు ఉన్నారు. వివిధ బృందాలను చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పంపించారు. ఆయా ఇస్లామీయ బృందాలు సురక్షితముగా మరల హుజూర్ (స) సన్నిధికి చేరుకున్నాయి. ప్రతి బృంధం కొన్ని ఒంటెలను తీసుక వచ్చింది. కాని వారికి ఏ ఒక్క వ్యక్తి కూడ పట్టుబడలేదు. వారిలో కేవలం హజ్రత్ ముహమ్మద్ బిన్ ముసల్మా రజి ఒక వ్యక్తిని పట్టుకోని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు తీసుకవచ్చాడు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని గూర్చి, అతని మిత్రులను గూర్చి ప్రశ్నించగా, అతడు గత రాత్రి మీరు వారి జంతువులను పట్టుకున్నారని తెలియగానే వారందరు పారిపోయారు అని సమాధానం ఇచ్చాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ఇస్లాం సందేశాన్ని అందించారు, అతడు ఇస్లాంను స్వీకరించాడు.

**(సబీలుల్ హుదా వర్రిషాద్, సంపుటి 4, పేజి 342, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)(సీరత్ ఇన్‌సైక్లోపీడియా సంపుటి 7, పేజి 138-140, దారుస్సలాం రియాజ్ హిజ్రి 1435)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు ఈ విధముగా వ్రాసారు. ఘజ్వా దూమతుల్ జందల్‌ను గూర్చి ఇలా పేర్కొన్నారు. " దూమతుల్ జందల్ సిరియా సరిహద్దున ఉన్నటు వంటి ఒక ప్రాంతం. మదీనా నుండి 15 రోజుల ప్రయాణంనకు తక్కువగా ఉండేది కాదు. ఈ యుద్ధానికి గల కారణమేమనగా, దూమతుల్ జందల్ కొంత మంది ఏకమై ప్రజలను దోచుకుంటున్నారని, ఆ ప్రాంతం నుండి వెళ్ళుచున్న వ్యాపారులపై దాడి చేసి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి సంపదను కొల్లగొట్టుచున్నారని, అంతేగాకా వీరు ఎక్కడ మదీనా వైపు చేరుకోని ముసల్మానులను ఇబ్బందులకు గురి చేస్తారో అని ఆందోళనకు గురి అవుతున్నారనే విషయాన్ని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియజేయడం జరిగింది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధాలు చేయడానికి గల ప్రాధాన కారణాలలో ఒక కారణం శాంతి భద్రతలను నెలకొల్పడం కావున." హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి భద్రతలను నెలకొల్పడం కోసమే యుద్ధాలు చేసేవారు. "అందువలన ఆయా దోపిడి దారులు నిజంగా మదీనా వరకు చేరుకోని దాడి చేస్తారు అని తెలియకున్న కూడ అక్కడి పరిస్థితులను చక్కదిద్దడం కోసం హుజూర్ (స) ఆయా దోపిడి, దొంగతనాలను అరికట్టడం కోసం అక్కడికి వెళ్ళాలి అని అనుచరులకు ఆదేశించారు. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం 1000 మంది అనుచరులు ఆయా సుదూర ప్రాంతానికి అన్ని రకాల ఇబ్బందులను తట్టుకుంటూ హుజూర్ (స)తో కలిసి ప్రయాణించారు. హుజూర్ (స) హిజ్రి 5వ సంవత్సరంలోని రబీఉల్ అవ్వల్ మాసంలో మదీనా నుండి బయలుదేరినారు. 15, 16 రోజుల సుదీర్ఘ మరియు అనేక ఇబ్బందులను అధిగమిస్తూ ప్రయాణం చేసిన తరువాత దూమతుల్ జందల్ సమీపంనకు చేరుకున్నారు. కాని అక్కడికి చేరుకోగా తెలిసినదేమనగా, వారు ముసల్మానుల రాకడను గూర్చి తెలుసుకోని నలువైపులకు పారిపోయారు. అయినా కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని రోజుల వరకు అక్కడే ఉన్నారు. ఆపై చిన్న చిన్న సైనిక బృంధాలను చుట్టు ప్రక్కల ప్రాంతాలకు పంపిస్తూ, ఆయా దుష్టులను గూర్చిన సమాచారంను సేకరించమని ఆదేశించారు. కాని ఆ దుష్టులు పారిపోయినందున ఆయా బృంధాల సభ్యులకు ఎలాంటి సమాచారం అందలేదు. ఈ క్రమంలో వారి ఒక పశువుల కాపరి ముసల్మానులకు దొరికాడు. అతనికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రచారం చేయగా అతడు ఇస్లాంను స్వీకరించాడు. హుజూర్ (స) అక్కడే కొన్ని రోజులు బస చేసిన తరువాత తిరిగి మదీనాకు బయలుదేరినారు. "

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స), హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి ఎం.ఏ 540-541)**

దూమతుల్ జందల్ నుండి తిరిగి ప్రయాణంను గూర్చి ఇలా లిఖించబడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సుమారు 3 రోజులు ఆ ప్రాంతంలో బస చేసిన తరువాత సైన్యం మొత్తంతో కలిసి మదీనాకు బయలుదేరి రబీఉస్సాని 20వ తేదిన మదీనాకు చేరుకున్నారు.

**(సబీలుల్ హుదా వ ర్రిషాద్, సంపుటి 4, పేజి 342, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్ 1993)(దాయిరే మాఆరిఫ్, సీరత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 7, పేజి 251, బజమే ఇక్బాల్ లాహోర్ 2022)**

ఒక రచయిత దూమతుల్ జందల్ యుద్ధ ఉద్దేశాన్ని గూర్చి తెల్పుచూ ఇలా పేర్కొన్నాడు. " రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో ఈ యుద్ధానికి చాలా లక్ష్యాలు ఉన్నాయి. అక్కడ వాస్తవానికి యుద్ధం జరుగకపోయినను, అరబ్ ద్వీపమునకు ఉత్తర దిశలో ఉన్నటు వంటి ప్రాంతాలను చూడడానికి, అక్కడి పరిస్థితులను తెలుసుకోవడానికి దొహదపడింది. అరబ్ దేశం మొత్తం మీద శక్తివంతమైన ప్రాంతంను గూర్చి కూడ అన్వేషణ ప్రారంభించడం జరిగింది. ఇవియే గాకుండా దూమతుల్ జందల్ యుద్ధ ప్రయత్నం కూడ తమ ఫలితాలు మరియు విజయాల దృష్ట్యా కూడ చాలా లాభదాయకంగా నిరూపితమైనది. ఆ ప్రాంతం మొత్తంను గూర్చి తెలిసింది. ఆ ప్రాంతాన్ని గూర్చి తెలుసుకోవడమే ఈ యుద్ధపు ముఖ్యఉద్దేశం. ఆపై అక్కడ జరుగుతున్న దౌర్జన్యాన్ని అరికట్టడం మరోక ఉద్దేశం. మొత్తానికి అతడు ఇలా వ్రాసాడు. ఎదురు నిలిచి పోరాడని ఈ యుద్ధం అల్లాహ్ కరుణతో భవిష్యత్తులో లభించే విజయాలను, సహయ సహకారాలను తనలో సమకూర్చుకున్నది. ఇదొక సైనిక చర్య మాత్రమే. వాస్తవానికి భవిష్యకార్యాచరణలో జరిగే యుద్ధాలకు అడ్డుకట్ట వేసింది. నిజానికి యుద్ధం జరుగకుండా అడ్డుకోవడానికే ఈ ప్రయత్నం చేశారు. ఎందుకనగా ఈ ప్రాంతంలో ఉన్నటు వంటి అనేక అరబ్ తెగలవారు మదీనాపై దాడి చేయాలని సంకల్పించుకున్నారు. పైగా దీనిని ఒక రాజ్యపరమైన యుద్ధంగా కూడ చెప్పుకోవచ్చును. ఈ ప్రయత్నం అనేక తెగల వారి యుద్ధ ఆలోచనలను నాశనం చేసింది. ఈ తెగల వారు ఉహద్ యుద్ధంలో ముసల్మానులు తాత్కాలిక ఓటమికి గురైనందున ప్రతి ఒక్కరు మదీనాపై దాడి చేయాలని కలలు కంటుండేవారు. ఈ యుద్ధం యొక్క మరొక లక్ష్యమేమనగా రోమన్ సామ్రాజ్యం పట్ల అరబ్‌లలో ఉన్నటు వంటి భయాన్ని ప్రారద్రోలడం. అరబ్‌లుఎన్నడు కూడ రోమన్ సామ్రాజ్యంతో యుద్ధం చేయలేదు. రోమన్

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, warangal, (Telangana)***

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ఠ లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Mahboobnagar, (Telangana)***

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9. Thursday, 28 NOV 2024 Issue No - 48.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

సామ్రాజ్యంతో మనం యుద్ధం చేయలేము అనే భయం అరబ్‌లలో నాటుకపోయింది. దానిని దూరం చేయాలని చూశారు. ఆ భయం కూడ ఈ ప్రయత్నంతోదూరమైపోయింది. పైగా వారికి ఇస్లాం సందేశం కేవలం అరబ్‌లకు చెందిన సందేశమే కాదు, అంతర్జాతీయ స్థాయికి చెందిన సందేశం అనే నమ్మకాన్ని కూడ వారిలో కల్గించడం ఈ యుద్ధ లక్ష్యం. ఈ ప్రయత్నం ముసల్మానులకు ఆ ధైర్యాన్ని కూడ చేకూర్చింది. ఈ అకస్మిక మరియు నిర్ణయాత్మకమైన అడుగులు మరియు వ్యూహాలతో కూడిన కార్యక్రమాల ద్వారా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లామీయ సామ్రాజ్యంలో శాంతి భద్రతలను పెంపొందిస్తూ, పరిస్థితులను అధిగమించడంలో విజయంను సాధించారు. పైగా సమయ వేగాన్ని ముసల్మానుల పక్షంలోకి మరలించారు. పైగా నిరంతరం ఎదురయ్యే అంతర్గత మరియు బహిర్గత సమస్యల ఒత్తిడిని కూడ తగ్గించారు. నిజానికి అవి నలువైపుల నుండి చుట్టుముట్టి ఉండెను. చాలా మంది శత్రువులుగా ఉన్నప్పటికి ఈ యుద్ధ ప్రయత్నం వలన వారు తమ శత్రుత్వాలను వదులుకున్నారు. అంతర్గతముగా కపట విశ్వాసులు కూడ తమ కార్యకలాపాలకు స్వస్తి పలికారు. అంతేగాకా కపట విశ్వాసులు నిరాశ, నిస్పృహలకు గురై మౌనంగా ఉండిపోయారు. అరబ్‌కు చెందిన ఆటవిక తెగలవారు కూడ అజ్ఞాతంలోకి వెళ్ళిపోయారు. ఫలితముగా ముసల్మానులకు ఇస్లాంను విస్తరింప జేయుటకు మరియు సకల లోకాల సంరక్షకుడి సందేశాన్ని ప్రచారం చేయడానికి అవకాశం కలిసి వచ్చింది.

**(ఇన్‌సైక్లోపీడియా, సంపుటి 7, పేజి 140, దారుస్సలామ్ రియాజ్ హిజ్రి 1435)**

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరతున్నబీ (స) శీర్షిక పైన చాలా లోతుగా పరిశోధనలు చేశారు. వారు రజి కూడ ఇలా వ్రాసారు. “ ఈ యుద్ధం యొక్క ప్రధాన లక్ష్యం లేదా పెద్ద లక్ష్యంను కేవలం దేశంలో శాంతి భద్రతల స్థాపనగా చెప్పుకోవచ్చును.

దూమ ప్రాంత వాసులకు ముసల్మానులతో ఎలాంటి గొడవ లేదు. వారు మదీనా నుండి చాలా దూరంలో ఉన్నారు. వారి నుండి ఇలాంటి ఆపద వస్తుందని చెప్పడం కూడ వాస్తవం కాదు. వారు బాధలను, కష్టాలను భరిస్తూ ఇంత సుదీర్ఘమైన ప్రయాణం చేసి మదీనాలో ఉన్నటు వంటి ముసల్మానులను ఇబ్బంది పెట్టాలని చూడడం కష్టమైన పని. కావున 15, 16 రోజులు కష్టపడి, బాధలను అనుభవిస్తూ చేసిన ప్రయాణం వెనుక గల ప్రధాన కారణం వారు వారి ప్రాంతంలో బృంధాలపై దాడి చేసి వారి నుండి దోచుకోవడం, వారిని ఇబ్బంధులకు గురి చేయడం వంటి వాటిని అడ్డుకోవడమే. కావున ముసల్మానులు చేసిన ఈ ప్రయాణం కేవలం ప్రజా ప్రయోజనాలు మరియు దేశ అభ్యున్నతి కోసము. ఇందులో ముసల్మానుల స్వర్ధ ప్రయోజనాలు ఏమి లేవు. ముసల్మానులు ప్రారంభకాలంలో తమపై జరుగుతున్న అన్యాయాలకు, దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేసుకోవడానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాల మేరకు చేసిన యుద్ధాలను క్రూరమైన, భయంకరమైన యుద్ధాలుగా పేర్కొనేవారికి సమాధాన యుద్ధం మాత్రమే. ఈ యుద్ధం వలన చేకూరిన ఒక ప్రయోజనమేమనగా దూమత్ ప్రజలు భయభ్రాంతులకు గురై తమ దుష్కార్యములను, దుష్టత్వములను వదిలివేశారు. పైగా పీడిత ప్రయాణికులకు వారి దౌష్టికం నుండి మోక్షం కూడ లభించింది. అంతేగాకా సిరియా సరిహద్దు వరకు అప్పటి వరకు కేవలం ఇస్లాం పేరు మాత్రమే వినిపించింది వారికి ఇస్లాంను గూర్చి ఏమాత్రం తెలియదు. కాని ఈ యుద్ధ ప్రయత్నం వలన వారికి ఇస్లాం యొక్క వాస్తవికత కూడ పూర్తిగా అర్థమైనది. ముసల్మానుల సాంప్రదాయాలు, ఆచారాలు కూడ వారికి తెలిసి వచ్చాయి. దూమతుల్ జందల్ సమీపంలో క్రైస్తవులు కూడ నివసిస్తున్నారు. కాని కథనాలలో ఏ దుర్మార్గుల కోసం ఈ యుద్ధ ప్రయత్నం జరిగిందో వారు క్రైస్తవులా? లేకా అన్యారాధులా? అనే విషయాన్ని మాత్రం ఎక్కడ పేర్కొనలేదు. కాని పరిస్థితుల దృష్ట్యా అంచాన వేసినచో వారు బహుశా అన్యారాధులే అని అర్థమవుతుంది. ఎందుకనగా ఒకవేళ ఈ యద్ధం క్రైస్తవులతో జరిగినచో రచయితలు, చరిత్రకారులు తప్పకుండా ఈ విషయాన్ని గూర్చివ్రాసేవారు. ”

**(సీరత్ ఖాతమున్నబియ్యీన్ (స) హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి. ఎం.ఏ పేజి 541)**

క్రైస్తవ రచయితలు తప్పకుండా ప్రస్తావించేవారు. మొత్తనికి అల్లాహ్ తాలాకే బాగా తెలుసు. ఈ యుద్ధాల ద్వారా కూడ తెలియునదేమనగా, ఈ యుద్ధాలు కేవలం శత్రువుల దుష్టాత్వాలను అడ్డుకోవడానికి, వారి దుర్భిద్ధిని అంతం చేయడానికి, ప్రశాంతమైన వాతవరణాన్ని నెలకొల్పడానికి మాత్రమే చేశారు. అంతేగాని కేవలం రక్తపాతాన్ని సృష్టించాడానికి గాని లేదా అన్యాయముగా ఆక్రమణలు చేయడానికి గాని, లేదా శాంతి యుత వాతవరణాన్ని చెడగొట్టడానికి చేసినవి కాదని తెలుస్తుంది. అయినా కూడ ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై ఆరోపణలు చేసేవారిని ఈ ఘటనలు ఖండిస్తున్నాయి. ఎందుకనగా యుద్ధం జరుగలేదు, పైగా ప్రజలు కూడ ప్రశాంతముగా తిరిగి వచ్చారు. ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లలేదు. ఆ ప్రాంతంలో ముసల్మానులు చేపట్టిన ఈ కార్యక్రమమం వలన శాంతి భద్రతలు కూడ నెలకొన్నాయి. కేవలం ముసల్మానుల వ్యాపార బృంధాలకే కాకుండా ఇతర వ్యాపా బృంధాల వారికి కూడ విముక్తి లభించింది. ఇంతటితో ఈ రెండు యుద్ధాల ప్రస్తావన ముగిసిపోయింది.

నేను మరల దుఆల వైపు ఆసక్తిని కల్పిస్తున్నాను. అల్లాహ్ తాలా ప్రపంచంలో సాధారణమైన శాంతి భద్రతలను నెలకొల్పాలని దుఆ చేయండి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ కాలంలో ఇలాంటి శాంతి భద్రతల కోసమే ప్రయత్నించారు. హుజూర్ (స) అవతరణ యొక్క ముఖ్యోద్దేశం కూడ ఇదే. ఇస్లామీయ బోధనల ముఖ్యోద్ధేశము కూడ ఇదే. ఇవన్నియు అల్లాహ్ తాలా యొక్క ప్రత్యేక అనుగ్రహం వలనే సాధ్యమవుతాయి. అందుకోసమే దుఆలు చేయండి. ప్రపంచీకులు తమ కాళ్ళను తామే నరుకుకుంటున్నట్లుగా మనకు అనిపిస్తుంది. బాహ్యముగా చూసినచో శాంతియుత వాతవరణం ఎక్కడ కనిపించడం లేదు. మరోవైపు ఈ పాశ్చాత్య దేశాలలో ముసల్మానులకు వ్యతిరేకముగా ఉధ్యమాలు కూడ ప్రారంభమైనాయి. వేగవంతమైనాయి. ఇకపై కూడ చాలా ఎక్కువగా ఉంటాయని అంచనా కల్గుతుంది. అందుకోసమే, ముసల్మానులు తమ జీవనం కోసం తగిన ఏర్పాట్లు చేసుకోవలసి ఉంటుంది. ఐక్యతను చాటిచెప్పవలసిన అవసరం ఉన్నది. తమ వ్యక్తి గత స్థితులను మార్చుకోవలసి యున్నది. వారు ఈ విషయాలను అర్థం చేసుకోనునట్లు అల్లాహ్ వారికి బుద్ధిని ప్రసాదించుగాకా!. ముసల్మాను దేశాలైన స్వీడన్ వంటివాటిలో ముసల్మానులే ముసల్మానులపై దాడులు చేస్తున్నారు. ఇందుకోసము కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారిని కూడ శాంతియుతముగా కాపాడునుగాకా!. ధార్మిక లక్ష్యమును వారు మర్చిపోయారు. తమ సోదరులను చంపుకుంటున్నారు. ఈ కారణం వలనే అన్య మతస్థులకు కూడ ముసల్మానులపై దౌర్జన్యం చేయుటకు ధైర్యం కల్గుతుంది.

వారు వారి అహంతో తమ వ్యక్తిగత ఆకాంక్షలను నెరవేర్చుకోవడం కాకుండా దేశ ప్రయోజనాలకు, దేశ సేవకు పాటుపడేవారిగా అల్లాహ్ తాలా వారిని కూడ మార్చుగాకా!. శాంతి భద్రతలను నాశనం చేయువారిగా మిగిలిపోకుండా శాంతి భద్రతలను నెలకొల్పువారిగా తీర్చిదిద్దును గాకా! ఆమీన్.

(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్, 22–27, జులై 2024, పేజి 5–9)

సమాప్తం.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz